తెలుగు దినపత్రిక https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

పేజీలు: 8 | వెల: 3 | సంపుటి:3 | సంచిక: 148

గురువారం 30, అక్టోబర్ 2025

॥ ఎడిటర్: దయాకర్ రెడ్డి ॥

## ఫీజు బకాయిలను వెంటనే చెల్లించండి

**తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య**



హైదరాబాద్,అక్టోబర్29(అక్షరగళం): స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం త్వరలో బీసీ రథయాత్ర చేపట్టనున్నట్లు తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు. బీసీ రిజర్వేషన్ల అమలును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పూర్తి చేయకపోతే నవంబరు రెండవ వారంలో రథయాత్ర ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇంజనీరింగ్, పీజీ, డిగ్రీ కాలేజీ విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలని ఎంపీ ఆర్. కృష్ణయ్య మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. ఈ సందర్భంగా విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయకపోవడం తగదన్నారు.

# మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి..!



- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ
- కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక
- మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి
- 31న ప్రమాణ స్వీకారానికి రంగం సిద్ధం
- గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టానం
- సిఎం రేవంత్‌తో అజారుద్దీన్ భేటీ

హైదరాబాద్,అక్టోబర్29(అక్షరగళం): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక పన్నుతోంది. ఇంతకాలం కేబినేట్‌లో మైనార్టీలకు చోటుదక్కలేదు. తాజాగా మహమ్మద్ అజహరుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది. శుక్రవారం తెలంగాణ మంత్రివర్గ విస్తరణ కార్యక్రమం జరగనుంది. అజహరుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం. ఈ మేరకు రాష్ట్రమంత్రి వర్గ విస్తరణకు ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది. ఇదిలావుంటే తాజాగా అజారుద్దీన్‌ను సిఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలుసుకోవడం, వార్తలకు బలం చేకూరింది. తనకు మంత్రి పదవి ఇవ్వాలన్న నిర్ణయంపై ధన్యవాదాలు తెలిపినట్లు తెలుస్తోంది. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరుగుతోంది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశముంది. అయితే, ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అజాహరుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ



తరపున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి కేబినెట్‌లో అవకాశం కల్పించేందుకు సాధ్యపడలేదు. ముస్లిం మైనార్టీ వర్గానికి ఏదో విధంగా మంత్రివర్గంలో స్థానం కల్పించాలనే ఆలోచనతో కాంగ్రెస్ అధిష్ఠానం ఉంది. అజాహరుద్దీన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తాజాగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే, ఆయనకు కాంగ్రెస్ అధిష్ఠానం ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని నిర్ణయించింది. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజాహరుద్దీన్, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. అయితే, వీరిద్దరి నియామకానికి గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎమ్మెల్సీ నియామక పక్రియ పూర్తికాకపోయినప్పటికీ అజాహరుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపినట్టు సమాచారం. మంత్రివర్గ విస్తరణపై గత రెండ్రోజులుగా ఏఐసీసీలో విస్తృతంగా చర్చ జరిగినట్టు తెలుస్తోంది. అయితే బిసి రిజర్వేషన్లపై కసరత్తు జరుగుతున్న వేళ కేబినేట్‌లో బిసిల కోటాను పెంచాలని డిమాండ్ వచ్చింది. దీనిని కాంగ్రెస్ పట్టించుకున్నట్లు లేదు. మొదటి సారి ముఖ్యమంత్రితో పాటు 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో ముగ్గురు మంత్రులుగా ప్రమాణం చేశారు. ప్రస్తుతం మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశం ఉండటంతో కాంగ్రెష్ అధిష్ఠానం ముస్లిం మైనారిటీకి అవకాశం కల్పించింది. ఒక వేళ గవర్నర్ కోటాలో అజాహరుద్దీన్‌కు అవకాశం దక్కని పక్షంలో.. త్వరలో కొన్ని ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత 6 నెలల్లో అజాహరుద్దీన్‌ను ఎమ్మెల్సీని చేసే అవకాశముందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. ఇంకా మిగిలి ఉన్న రెండు మంత్రి పదవులు ఏయే సామాజిక వర్గానికి ఇవ్వాలనే దానిపై కసరత్తు కొనసాగు తున్నట్టు తెలుస్తోంది. దీంతో బిసి సామాజిక వర్గాలు ఒత్తిడి పెంచే అవకాశం ఉంది. రాజగోపాల్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, బీర్ల అయిలయ్యలు ఎప్పటి నుంచో మంత్రిపదవికి డిమాండ్ చేస్తున్నారు. అజారుద్దీన్ రాకతో ఇప్పుడు హైదరాబాద్‌కు చోటు దక్కినట్లు కానుంది.



## మొంథా ప్రభావంతో తెలంగాణలో వర్షాలు

- ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు చేయండి
- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సీఎం ఆదేశం

హైదరాబాద్,అక్టోబర్29(అక్షరగళం): మొంథా తుపాను తీవ్ర వాయుగుండంగా మారి భారీ వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణలో కూడా దాని ప్రభావం తీవ్రంగా ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తీరం దాటిన తుఫాన్ భద్రాద్రి కొత్తగూడం మీదుగా తెలంగాణలో ప్రవేశించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణలో వాయుగుండం ప్రభావంపై సీఎం అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకొని..

మిగతా.. 2లో



## బీహార్‌లో రిమోట్ కంట్రోల్ పాలన

- నితీశ్‌ను ముందు పెట్టి నడుపుతున్న బిజెపి
- ఎన్నికల ప్రచారంలో రాహుల్ విమర్శలు

పాట్నా,అక్టోబర్29(అక్షరగళం): నీతీశ్ కుమార్‌ను ఎదురుగా పెట్టి బిహార్‌లో భాజపా రిమోట్ కంట్రోల్ సర్కారును నడుపుతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. భాజపా నేతృత్వంలోని కేంద్రం సామాజిక న్యాయానికి వ్యతిరేకమని విమర్శించారు. ప్రతిపక్షాలు పట్టుబట్టడం వల్లే మోదీ ప్రభుత్వం కుల గణనకు అంగీకరించిందన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ముజఫ్ఫర్‌పుర్‌లో నిర్వహించిన తన తొలి ప్రచార సభలో రాహుల్ ప్రసంగించారు. మహారాష్ట్ర, హరియాణాల్లో ఓట్ల చోరీ జరిగిందని, బిహార్‌లోనూ ఇది పునరావృతమవుతుందని ఆరోపించారు. బిహార్ ప్రభుత్వం

మిగతా.. 2లో



## స్పామ్ కాల్స్‌కు ఇక చెక్..!

- మోసపూరిత కాల్స్ సులువుగా గుర్తింపు
- ట్రాయ్ ఆధ్వర్యంలో ట్రూకాలర్ సేవలు

న్యూఢిల్లీ,అక్టోబర్29(అక్షరగళం): భారత టెలికమ్యూనికేషన్ రంగంలో ఒక కీలక మార్పు రాబోతోంది. ఇకపై కాల్ వచ్చే సమయంలో నంబర్‌తో పాటు కాలర్ పేరు కూడా కచ్చితంగా కనిపించేలా ట్రాయ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. స్పామ్ కాల్స్‌ను అరికట్టే దిశగా కాలింగ్ నేమ్ ప్రజెంటేషన్ సేవను డీఫాల్ట్ ఫీచర్‌గా ప్రవేశ పెట్టాలని ట్రాయ్ అంగీకరించింది. అక్టోబర్ 28న విడుదలైన ఈ నిర్ణయం ప్రకారం ఇకపై కాల్ చేసిన వారి పేరు నంబర్‌తో పాటు రిసీవ్ చేసుకొనే వ్యక్తికి స్పష్టంగా కనిపిస్తుంది. ఈ సేవ అమలుకు సంబంధించిన చర్చలు

మిగతా.. 2లో

# రాష్ట్రంలో పడకేసిన పాలన

- ధాన్యం, పత్తి కొనుగోలు చేసే పరిస్థితే లేదు
- బోనస్ లేదు.. పెట్టుబడి సాయం లేదు..
- విత్తనాలు లేవు.. ఎరువులు లేవు
- ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్‌ను గెలిపించాలి
- కాపు ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ ఎద్దేవా




హైదరాబాద్,అక్టోబర్29(అక్షరగళం): తెలంగాణ రాష్ట్రంలో రెండేళ్ల నుంచి అహా! నా పెళ్లంట సినిమా నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ భవన్‌లో జరిగిన మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ పాల్గొని, మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే... ఆ సినిమా తరహాలోనే కోడిని చూపించి.. అదే చికెన్ బిర్యాని. ఆ కోడి పేరే ఆరు గ్యారెంటీలు. నిన్న యూసఫ్ గూడకు వెళ్లారు.. అదేదో పిలిచినట్లే రేవంత్ రెడ్డి అక్కడికి వెళ్లారు. మన సన్మానం మనమే చేపించుకోవడం అంటే అదే. నేను చెప్పిన ప్రతిమాట నిలబెట్టుకుంటా అని నేనేమి చెప్పట్లేదు అని ఆ మీటింగ్ చివర్లో రేవంత్ రెడ్డే చెప్పేశారు. కాంగ్రెస్‌కు ఓటేయాలనే ఉత్సాహం ఎవ్వరిలోనూ కనిపించడం లేదు. రాష్ట్రంలో ధాన్యం, పత్తి కొనుగోలు చేసే పరిస్థితే లేదు. బోనస్ లేదు.. పెట్టుబడి సాయం లేదు.. విత్తనాలు లేవు.. ఎరువులు లేవుఎరువుల కోసం లైన్‌లో నిలబడి రైతు చనిపోయిన పరిస్థితి కూడా చూశాం. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను కూడా మోసం చేశారు. మంత్రులు అబద్దాలు చెబితే కనీసం అతికేటట్లు కూడా లేవు. మొత్తం మీద ఇప్పటి వరకు

మిగతా.. 2లో



## రఫేల్ యుద్ధ విమానంలో విహరించిన రాష్ట్రపతి

- రాష్ట్రపతి ముర్ముతో రఫేల్ రాణి శివాంగీ సింగ్

న్యూఢిల్లీ,అక్టోబర్29(అక్షరగళం): రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బుధవారం రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. హరియాణాలోని అంబాలా వైమానిక స్థావరంలో దేశ ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపది ముర్ము భారత వైమానికి దళానికి చెందిన రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ముందుగా భద్రతా దళాల నుంచి సైనిక వందనం స్వీకరించారు. ఫ్లైయింగ్ సూట్ ధరించిన రాష్ట్రపతి ప్రస్తుతం రఫేల్ యుద్ధ విమానంలో గగన విహారం చేసారు. ఇందులో యుద్ధ విమాన పైలట్ శివాంగీ సింగ్‌తో దిగిన ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఆమెని బంధించి



నట్లు పాక్ ప్రచారం చేయడంతో సింగ్ పేరు అప్పట్లో మార్మోగింది. పహల్గాం దాడికి ప్రతీకారంగా

మిగతా.. 2లో

## 8వ వేతన సవరణ గొప్ప నిర్ణయం

- కేబినేట్ నిర్ణయంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హర్షం




హైదరాబాద్,అక్టోబర్29(అక్షరగళం): కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ దిశగా కేంద్ర కేబినెట్ తీసుకున్న కీలక నిర్ణయంపై కేంద్రమంత్రి జీ. కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 8వ వేతన సవరణ సంఘం విధివిధానాలను ఆమోదించినందుకు కేంద్ర కేబినెట్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన స్పందించారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్' అనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ నినాదం ఆధారంగా దేశంలోని ప్రతివర్గం సమగ్రాభివృద్ధి

మిగతా.. 2లో



## సిఎం, పిఎం సీటు ఖాళీగా లేదు

- తేజస్వీ, రాహుల్‌కు నిరాశ తప్పదు
- బీహార్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా

పట్నా,అక్టోబర్29(అక్షరగళం): బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తోన్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఎన్డీయే, ఆర్జేడీ నేతృత్వంలోని మహాగఠ్ బంధన్ అధికారాన్ని చేజిక్కించు కోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. విపక్ష కూటమి సీఎం అభ్యర్థి తేజస్వీయాదవ్ అని ఇప్పటికే ప్రకటన రాగా ఎన్డీయే ముఖ్యమంత్రి అభ్యర్థిపై మాత్రం స్పష్టత లేదు. దానిపైనే విపక్షాలు ప్రశ్నలుసంధిస్తున్నాయి. దాంతో తాము నీతీశ్ నాయకత్వంలో బిహార్ ఎన్నికలకు వెళ్తామని ఇటీవల మోదీ ప్రకటించారు. ఆయనే సీఎంగా కొనసాగుతారని తాజాగా అమిత్ షా స్పష్టంచేయడంతో ఎన్డీయే సీఎం అభ్యర్థి ఎవరన్న అంశంపై ఉన్న సందిగ్ధత వీడిపోయింది. ఈ క్రమంలో

మిగతా.. 2లో

## రహదారి నిర్మాణాల వద్ద క్యూఆర్ కోడ్

- పారదర్శకతకు పెద్దపీట వేసే యోచన
- నిర్మాణ వ్యవహారాలపై ప్రజలు తెలుసుకునే అవకాశం
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి





న్యూఢిల్లీ,అక్టోబర్29(అక్షరగళం): దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రధాన రహదారులపై క్యూఆర్ కోడ్ స్కానర్‌లను ప్రవేశ పెట్టాలని కేంద్ర రహదారులు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రతిపాదించారు. దీంతో రోడ్ల న ఇర్మాణానికి సంబంధించిన అన్ని వివరాలు తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధిలో పారదర్శకత, జవాబు దారీతనాన్ని పెంచడానికి ఇవి ఉపయోగ పడతాయన్నారు. పౌరులు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ ప్రాజెక్టు కోసం పని చేసిన కాంట్రాక్టర్లు, ఇంజినీర్లు, నిర్మాణానికి మంజూరుచేసిన బడ్జెట్, గడువు, నిర్వహణ వంటి కీలక వివరాలు వెల్లడవు తాయని పేర్కొన్నారు. 'స్మార్ట్ రోడ్ల భద్రత' అనే అంశంపై దిల్లీలో నిర్వహించిన ఓ సమావేశంలో ప్రసంగించిన గడ్కరీ ఈ వ్యాఖ్యలు చేశారు. రోడ్లు బాగా లేకపోతే అందరూ తననే నిందిస్తారని.. మొత్తం వ్యవస్థ చేసిన తప్పునకు తాను మాత్రమే ఎందుకు తిట్లు తినాలని, సోషల్ మీడియాలో ఆరోపణలపై

మిగతా.. 2లో

## మూడు జిల్లాల్లో నేడు స్కూళ్లకు సెలవు

- సిద్దిపేట, హన్మకొండ, ములుగులకు వర్తింపు



హైదరాబాద్,అక్టోబర్29(అక్షరగళం): మొంథా తుఫాన్ ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా సిద్ది‌పేట, హన్మకొండ, ములుగు జిల్లాల్లో బుధవారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో నదులు, వాగులు పొంగిప్రవహిస్తున్నాయి. రహదారులపై నీరు చేరి రాకపోకలు అంతరాయం ఏర్పడింది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని

మిగతా.. 2లో

# రఫేల్ యుద్ధ విమానంలో విహరించిన రాష్ట్రపతి

(మొదటి పేజీ తరువాయి)

భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో దాయాది పాకిస్థాన్ సోషల్ మీడియాలో విపరీతంగా అసత్య ప్రచారం చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే భారత్‌కు చెందిన రఫేల్ సహా పలు యుద్ధ విమానాలను నేలకూల్చామని, ఓ మహిళా పైలట్‌ను బంధించామని పాక్ అబద్ధాలు ప్రచారం చేసింది. ఈ ప్రచారాన్ని భారత్ అప్పట్లోనే ఖండించింది. దీంతో నాడు శివాంగీ సింగ్ పేరు నెట్టింట తెగ వైరల్‌గా మారింది. ఇప్పుడు ఆమెతో రాష్ట్రపతి ముర్ము ఫొటో దిగడంతో శివాంగీ మరోసారి వార్తల్లో నిలిచారు. ఆమె కోసం నెటిజన్లు శోధిస్తున్నారు.

సింగ్ స్వస్థలం వారణాసి. అక్కడే పాఠశాల విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆమె.. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం లో డిగ్రీ పట్టా అందుకున్నారు. ఈ క్రమంలోనే ఎన్‌సీసీలో చేరారు. ఆపై 2016లో ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో శిక్షణ తీసుకున్నారు. చిన్నతనం నుంచీ పక్షిలా ఆకాశంలో ఎగరాలని కలలు కన్న ఆమె.. ఎప్పటికైనా పైలట్ అవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మొదటి దశ యుద్ధ విమాన పైలట్లుగా నియమితులైన మోహనా సింగ్, భావనా కాంత్, అవనీ చతుర్వేది స్ఫూర్తితో పైలట్‌గా శిక్షణ తీసుకున్నారు. 2017లో రెండో దశ యుద్ధ విమాన పైలట్లలో ఒకరిగా ఎంపికైన శివాంగీ.. మిగ్-21 బైసన్ యుద్ధ విమానాలు నడపడంలో ప్రావీణ్యం సాధించారు.

మిగ్ ఫైటర్ జెట్లు నడిపిన అనుభవంతోనే 2020లో దేశంలోనే అత్యాధునిక రఫేల్ యుద్ధ విమానాన్ని నడిపే అవకాశం దక్కించుకున్నారు. అప్పటి నుంచి అంబాలా



ఎయిర్‌బేస్‌లోని 'గోల్డెన్ యారోస్' స్క్వాడ్రన్ బృందంలో భాగంగా విధులు నిర్వర్తిస్తున్నారు. 2022లో జరిగిన గణతంత్ర వేడుకల్లో 'భవిష్యత్తు కోసం భారత వైమానిక దళం రూపాంతరం చెందుతోంది' అనే థీమ్‌తో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ శకటాన్ని ప్రదర్శించింది. ఈ శకటంలో రఫేల్ ఫైటర్ జెట్ యుద్ధ విమానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ శకటంపై శివాంగి సింగ్ సెల్యూట్ చేస్తూ కనిపించారు. గణతంత్ర వేడుకల పరేడ్‌లో పాల్గొన్న రెండో పైలట్‌గా ఘనత సాధించారు. ఆ సమయంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా 'రఫేల్ రాణి' అంటూ చేసిన పోస్ట్ ఆకట్టుకుంది.

## స్పామ్ కాల్స్‌కు ఇక చెక్..!

(మొదటి పేజీ తరువాయి)

చాలా కాలంగా కొనసాగుతున్నాయి. సేవ సాధ్యాసాధ్యాలపై సిఫార్సులు ఇవ్వాలని టెలికమ్యూనికేషన్స్ విభాగం 2022 మార్చిలో ట్రాయ్‌ను సంప్రదించింది. ఆ తర్వాత 2024 ఫిబ్రవరిలో ట్రాయ్ తన తొలి సిఫార్సులను సమర్పించగా.. 2025 సెప్టెంబరులో ఆని పునఃపరిశీలన కోరింది.

ఈ నేపథ్యంలో ట్రాయ్ తాజాగా ఇచ్చిన సమాధానంలో ప్రభుత్వ సూచనలను పరిగణనలోకి తీసుకుని కొన్ని కీలక మార్పులతో తన మునుపటి సిఫార్సులను పునరుద్ధరించింది. ఈ సేవ ప్రధానంగా మోసపూరిత, స్పామ్ కాల్స్‌ను అరికట్టడమే లక్ష్యంగా దశలవారీగా ప్రవేశపెట్టబడుతుంది. ఇది అన్ని వినియోగదారులకూ డీఫాల్ట్‌గా యాక్టివ్‌గా ఉంటుంది. కానీ, అవసరమైతే ఆప్షనల్‌గా డిసేబుల్ చేసుకునే అవకాశం ఉంటుంది. వినియోగదారుల పేర్లు ఐజఅ ధృవీకరించిన వివరాల ఆధారంగా చూపిస్తాయి. లైసెన్సింగ్ నియమాల్లో కాలింగ్ లైన్ ఐడెంటిఫికేషన్ నిర్వచనాన్ని విస్తరించి.. కాలింగ్ నేమ్ ను కూడా చేర్చనున్నారు. గోప్యత రక్షణలో భాగంగా.. ఎంచుకున్న వినియోగ దారుల పేర్లు మాత్రం ప్రదర్శించబడవు. వ్యాపార వినియోగదారులు తమ ట్రేడ్ నేమ్ లేదా ట్రేడ్‌మార్క్‌ను కాలర్ ఐడెంటిటీగా చూపించుకునే వీలు ఉంటుంది.

కానీ, అది ప్రభుత్వ ధృవీకరణ ప్రక్రియకు లోబడి ఉంటుంది. అలాగే కొత్త మొబైల్ పరికరాల్లో ఫీచర్ తప్పనిసరిగా ఉండేలా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ తో సమన్వయం చేయాలని ట్రాయ్ ప్రకటించింది. ఈ సేవను అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం మార్గదర్శకాలకు అనుగుణంగా సప్లిమెంటరీ సేవగా వర్గీకరించారు. ట్రాయ్ తాజా నిర్ణయం మేరకు టెలికాం ఆపరేటర్లకు ఒక వారంలో కనీసం ఒక సర్కిల్‌లో సేవ ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసింది. ఆ తర్వాత 60 రోజుల పైలట్ దశ పూర్తి చేసిన అనంతరం దేశవ్యాప్త రోల్‌అవుట్ జరగనుంది.

ఈ కొత్త మార్పు ద్వారా కాల్ ట్రాన్స్‌పరెన్సీ పెరగడం, స్పామ్ లేదా మోసపూరిత కాల్స్‌ను సమర్థవంతంగా అరికట్టడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

## మూడు జిల్లాల్లో నేడు స్కూళ్లకు సెలవు

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లా కలెక్టర్లు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అధికారులు సంయుక్తంగా సమీక్ష నిర్వహించి, వర్షపాతం తీవ్రతను దృష్టిలో ఉంచుకుని గురువారం సిద్దిపేట, హన్మకొండ, ములుగు జిల్లాల్లోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రైవేట్ విద్యాసంస్థలు ఈ నిర్ణయానికి లోబడుతాయి. అలాగే వాతావరణ శాఖ హెచ్చరికలను పరిగణనలోకి తీసుకుని అధికారులు ప్రజలను జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తుఫాన్ ప్రభావం కొనసాగుతున్నందున అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని విజ్ఞప్తి చేశారు. తక్కువ ఎత్తు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే సమీపంలోని సురక్షిత ప్రదేశాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. హన్మకొండ పట్టణంలోని పలు ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ములుగు జిల్లా ఏటూరు నాగారం, గోవిందరావుపేట, తాడ్వాయి, వెంకటాపురం మండలాల్లో వాగులు పొంగి రహదారులు తెగిపోయాయి. కొందరు గ్రామాలు రోడ్డు మార్గం ద్వారా సంబంధాలు కోల్పోయాయి. స్థానిక ఎన్‌డీఆర్ఎఫ్, ఫైర్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నారు. అధికారులు ప్రజలకు హెచ్చరికలు జారీ చేసి, పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు.

## బీహార్‌లో రిమోట్ కంట్రోల్ పాలన

(మొదటి పేజీ తరువాయి)

రిమోట్ కంట్రోల్ ద్వారా నడుస్తోందని తేజస్వీ యాదవ్ ఆరోపించారు. ఆయన వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నాను. భాజపా కేవలం నీతీశ్ కుమార్‌ను వాడుకుంటోంది. దేశసంపద కొంతమంది సంపన్నుల చేతుల్లోకి వెళ్లిపోతోంది. బిహార్ వంటి ప్రాంతాలు పేదరికంలో కూరుకుపోవడానికి ఇదే కారణం. నోట్ల రద్దు వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు జరిగిన నష్టంపై



ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారు. ఛఠ్ పూజ సందర్భంగా దిల్లీలోని యమునా నది ఘాట్ వద్ద పూజలు చేయనున్నట్లు ప్రకటించిన ఆయన.. ఆ తర్వాత అది కృత్రిమంగా నిర్మించిందని తెలుసుకుని వెనకడుగు వేశారని రాహుల్ విమర్శించారు. ఓట్ల కోసం ప్రధాని మోదీ ఎంతకైనా వెళ్తారంటూ అనుచిత

వ్యాఖ్యలు చేశారు. బిహార్ లో 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రయోజనాలు కాపాడతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామన్నారు. రాష్ట్ర ప్రజలు తమ సామర్థ్యాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆధునిక నలంద విశ్వవిద్యాలయానికి కాంగ్రెస్ హయాంలోనే నాంది పడిందన్నారు. భవిష్యత్తులో అమెరికన్లు సైతం తమ ఉన్నత విద్య కోసం ఇక్కడి వస్తారని జోస్యం చెప్పారు.

తాము అధికారంలోకి వస్తే రూ.500కే వంటగ్యాస్ సిలిండర్లు అందజేస్తామని ఆర్జేడీ నేత, 'మహాగఠ్‌బంధన్' సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ ప్రకటించారు. ఇటీవల కాలంలో ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రంలో తీసుకున్న అనేక ప్రజాకర్షక చర్యలు.. గతంలో తాను ఇచ్చిన హామీలకు నకలు అని విమర్శించారు. బయటి వ్యక్తుల నియంత్రణలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దెదించాలని పిలుపునిచ్చారు. అవినీతి, శాంతిభద్రతలపై రాజీలేని వైఖరిని అవలంబిస్తానని తెలిపారు.

ప్రధాని మోదీపై రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలను భాజపా తీవ్రంగా ఖండించింది. ఆయన వీధి రౌడీలా మాట్లాడారంటూ మండిపడింది. ప్రధానికి ఓటు వేసిన ప్రతి వ్యక్తిని ఆయన అవమానించారు. ఓటర్లను, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. కాంగ్రెస్, రాహుల్ గాంధీ చొరబాటుదారులకు బహిరంగంగా అండగా నిలుస్తున్నారని దుయ్యబట్టింది.

## రాష్ట్రంలో పడకేసిన పాలన

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చినవి ఆరు, ఏడు వేలు కూడా లేవు. యువతులకు స్కూటీ అన్నారు.. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని మాట తప్పారు. ఈ పైసలు ఎక్కడికి పోయా యని మహిళలు ఎదురు చూస్తున్నారు. ఫ్రీ బస్ అని చెప్పి మహిళలకు ఫ్రీ ఇచ్చి.. పురుషులకు రేట్లు పెంచారు. భార్యకుఫ్రీ ఇచ్చి భర్త నుంచి ఆ డబ్బులు లాక్కుంటున్నారు.

తులం బంగారం ఇచ్చే బాపతు కాదని మేం ముందే చెప్పాం.. అదే నిజమైంది. ఇందిరమ్మ రాజ్యం అని ఒక్క ఇల్లు కట్టలేదు కానీ.. వేలాది ఇళ్లు మాత్రం కూల్చేశారు. పెద్దల ఇల్లు కనిపించవు.. రేవంత్ రెడ్డి అన్న ఇల్లు కనిపించదు.. పేదల ఇల్లు కూలగొట్టేశారు. ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్‌ను గెలిపించాలి. ఇది కారుకు, బుల్డోజర్‌కు మధ్య జరుగుతున్న ఎన్నికలు. రెండేళ్ల కిందట ఇలానే ప్రజలు మోసపోయారు. ఒక్క హైదరాబాద్ ప్రజలే కాంగ్రెస్ మాటలు విని మోసపోలేదు. కాంగ్రెస్‌ను నమ్మొద్దని హైదరాబాద్ వాసులు అన్ని సీట్లలో ఆ పార్టీని ఓడించారు. ఇప్పుడు కూడా కాంగ్రెస్ కొత్త కొత్త వేశాలు వేసుకుంటోంది.

మంత్రులు గల్లీ లీడర్ల లాగా తిరుగుతున్నారు. పెళ్లిళ్ళు పేరంటాలకు వెళ్లడం తప్ప.. మా దగ్గర నయా పైసలు లేవని కాంగ్రెస్ ఎమ్మెల్యేనే చెబుతున్నారు. కంటోన్మెంట్‌లో కాంగ్రెస్ గెలిచి ఏడాదిన్నర అయ్యింది.. ఒక్క పనీ చేయలేదు. వెయ్యి కోట్లు ఇస్తామని చెప్పి వాళ్లను మోసం చేశారు. అమ్మకు అన్నం పెట్టనోడు.. చిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తడా..? మా దగ్గర పైసలు లేవు.. మాకు పైసలు ఇవ్వండని వరల్డ్ బ్యాంక్‌కు ఆ పార్టీ ఎమ్మెల్యేలు లేఖలు రాస్తున్నారు.

ఇక్కడ పోటీ చేసే అభ్యర్థి పైసలు తెస్తా అని చెబుతున్నడు. అసలు రేవంత్ రెడ్డి దగ్గరనే డబ్బులు లేకపోతే.. ఇక ఈయన ఎక్కడి నుంచి డబ్బులు తీసుకు వస్తాడు. మేం ఎంత అభివృద్ధి చేశామో చెప్తాం.. మీరేం చేశారో చెప్పే దమ్ముందా..? ప్రజలను అంగడి సరుకులా కొని.. ఎన్నికలో గెలిచేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. స్వయంగా క్యాండిడేటే బెదిరింపులకు దిగుతున్నడు. ఇప్పుడే ఇలా ఉంటే.. తర్వాత పరిస్థితి ఎలా ఉంటుందో ప్రజలు ఆలోచించాలి. పైసలు ఇచ్చి గెలవాలని ప్రయత్ని స్తున్నారు. అక్క, చెల్లి, మామ, అల్లుడు అంటూ చేతిలో పైసలు పెట్టే ప్రయత్నం చేస్తారు. పైసలు ఇస్తే తీసుకోండి.. ఓటు మాత్రం బీఆర్ఎస్‌కు వేయండి. మోసాన్ని మోసంతోనే జయించాలి.

రెండు వేలు తీసుకొని.. మిగితా 58వేలు ఎప్పుడి స్తారని ప్రశ్నించండి. మీకు ఇవ్వాల్సిన బాకీ డబ్బుల గురించి గట్టిగా నిలదీయండి. 4 లక్షల మంది ఓటర్ల వైపు.. నాలుగు కోట్ల మంది ప్రజలు చూస్తున్నారు. ఇప్పుడు మీరు బీఆర్ఎస్‌కు ఓటేస్తే.. కాంగ్రెస్‌కు బుద్ధి వస్తుంది. మేం తప్పు చేశాం.. ప్రజలు కోపంగా ఉన్నారని అర్థమవుతుంది.

పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే.. మేం మోసం చేసినా.. ఇక్కడ బీఆర్ఎస్ గెలిస్తే.. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలవుతాయి..? కత్తి వాళ్లకు ఇచ్చి యుద్ధం మమ్మల్ని చేయమంటే ఎలా..? కత్తి మాకు ఇవ్వండి.. వాళ్లతో యుద్ధం చేసే బాధ్యత మాది. ఇప్పుడు కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ నష్టపోయేది ప్రజలే. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి.

ఇక్కడ బీఆర్ఎస్ గెలిస్తే ఏమైనా జరగొచ్చు.. మళ్లీ మూడేళ్ల వరకు వెయిట్ చేయాల్సిన అవసరం కూడా రాకపోవచ్చు. రెండేళ్లలో ఏ ఒక్కరైనా సంతోషంగా ఉన్నారా..? ఎస్సీలు, ఎస్టీలు, ముస్లింలు, మహిళలు, వృద్ధులు ఇలా అందరూ బాధపడుతున్నారు. కోటి మంది కోటీశ్వరులను చేయడం ఏంటో కానీ.. మహిళలకు ఇస్తామన్నవి ఇచ్చేయండి. మాట ఇచ్చి మోసం చేసిన వాళ్ల వెంటపడాలి. భర్త చనిపోతే భార్యకు బాధ ఉండదా..? ఆమె మీద కామెంట్ చేయడానికి మంత్రులకు సిగ్గు ఉండాలి. వాళ్ల కుటుంబంలో ఎవరైనా చనిపోతే కాంగ్రెస్ నేతలకు బాధ కలగదా..? జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ దొంగ ఓట్లు రాయించినట్లు తెలిసింది. కాంగ్రెస్ అభ్యర్థి సోదరుడికే మూడు ఓట్లు ఉన్నాయంటా..? 12, 13 వేల దొంగ ఓట్లు సృష్టించారు.

ప్రజలు ఎలాగూ ఓటేయరని తెలిసి.. దొంగ ఓట్లతో గెలవాలని చూస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా లేకపోతే.. మీ ఓటు కూడా ఎవరో ఒకరు వేసేస్తారు. అది జరగకుండా మీరే వచ్చి ఓటు హక్కు వినియోగించు కోవాలి. మున్నూరు కాపులను కేసీఆర్ ఎలా చూసుకున్నారో మీకు కూడా తెలుసు. మున్నూరు కాపులకు సముచిత గౌరవం, సముచిత ప్రాధాన్యం ఇచ్చిన ఘనత కేసీఆర్‌దే. రూ.73వేల కోట్లు రైతుబంధు రూపంలో రైతుల అకౌంట్లు వేసిన ఘనత కేసీఆర్‌దే. రైతులకు దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని మంచి పనులు కేసీఆర్ చేశారు.

ఈ ప్రభుత్వంలో కరెంటు కూడా సరిగా ఉండట్లేదు. జీహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత ఫ్రీ వాటర్ స్కీం కూడా ఎత్తేస్తారు. ఏదో ఇంటర్వ్యూలో రేవంత్ రెడ్డే ఈ విషయాన్ని బయటపెట్టారు. ఒక్క కొత్త రోడ్డు లేదు.. కొత్త బ్రిడ్జ్ లేదు.. కొత్త బిల్డింగ్ కట్టలేదు. కానీ.. కేసీఆర్ కట్టిన బిల్డింగ్‌లను మాత్రం ఓపెన్ చేస్తున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అంటూ బీసీలను మోసం చేస్తున్నారు. పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేస్తేనే ఇది జరుగుతుందని మేం ముందే చెప్పాం. అయినా.. వాళ్లు నాటకాలు ఆడి మోసం చేసే ప్రయత్నం చేశారు. చివరికి ఈ ప్రయత్నాన్ని సుప్రీంకోర్టు ఆపేసింది. బీసీలకు రూ.20వేల కోట్లు ఐదేళ్లలో లక్ష కోట్ల బడ్జెట్ అన్నారు.. అదెందుకు ఇవ్వరు. ఆయన చేతిలో లేని ముచ్చట చెప్తూ.. ఇవ్వాల్సిన వాటి గురించి మాట్లాడరు. పార్లమెంట్‌లో బిల్లు పెడితే మేం కూడా మద్దతు ఇస్తామని చెప్పాం. కానీ.. ఆ ప్రయత్నాన్ని మాత్రం రేవంత్ రెడ్డి చేయట్లేదు. నవంబర్ 11న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి. భవిష్యత్తులో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలి. నవంబర్ 11న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి. భవిష్యత్తులో కేసీఆర్ ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలి.

## గూఢచర్యానికి పాల్పడుతున్న వ్యక్తి

### పసిగట్టి అరెస్ట్ చేసిన ఢిల్లీ పోలీసులు

న్యూఢిల్లీ,అక్టోబర్29(అక్షరగళం): గూఢచర్యానికి పాల్పడడమే గాకుండా నకిలీ పాస్‌పోర్ట్ రాకెట్ నడుపుతోన్న 59 ఏళ్ల వ్యక్తిని దిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. విదేశీ అణు శాస్త్రవేత్తలతో అతడికి సంబంధాలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. నిందితుడి పేరు మహమ్మద్ అదిల్ హుస్సైనీగా గుర్తించారు.. ఇంకా రెండుమూడు మారుపేర్లతో విదేశాల్లోని అణుశాస్త్రవేత్తలను పలుమార్లు సంప్రదించినట్లు, పాక్ సహా పలు దేశాలకు పర్యటించినట్లు వెల్లడించాయి. అతడు భారత్‌కు చెందిన సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నాడని అధికారులు అనుమానిస్తున్నారు. తనిఖీల్లో భాగంగా అతడి నుంచి అసలు, నకిలీ పాస్‌పోర్టులను స్వాధీనం చేసుకున్నారు. దేశ భద్రతలో కీలకమైన సంస్థలకు సంబంధించిన ఐడీ కార్డులు కలిగిఉన్నట్లు గుర్తించారు. అతడి నెట్‌వర్క్ ఝార్ఖండ్‌లోని జంషెడ్‌పుర్ నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తోందని, అక్కడ నకిలీ ఐడీలు, పాస్‌పోర్టులను తయారుచేస్తున్నారని తెలిపారు. రష్యా అణుశాస్త్రవేత్త నుంచి డిజైన్‌ను ఇరాన్ శాస్త్రవేత్తకు విక్రయించినట్లు దర్యాప్తులో భాగంగా అదిల్ వెల్లడించినట్లు సమాచారం. అలా వచ్చిన సొమ్మును దుబాయ్‌లో పెట్టుబడి పెట్టినట్లు తెలుస్తోంది.

అదిల్‌తో పాటు అతడి సోదరుడు అక్తర్ సున్నితమైన సమాచారాన్ని విక్రయించి, నకిలీ పత్రాల ద్వారా పలు దేశాలకు చెందిన పాస్‌పోర్టులు పొందినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అక్తర్‌ను కూడా పోలీసులు అరెస్టు చేశారు. కేఫ్‌ను నడుపుతోన్న మరో అనుమాతుడిని అరెస్టు చేయగా.. నెట్‌వర్క్‌లో భాగమైన మిగిలినవారు పరారీలో ఉన్నారని పోలీసు అధికారి ప్రమోద్‌సింగ్ కుశ్వాహ్ మీడియాకు వెల్లడించారు. ఈ నెట్‌వర్క్ ద్వారా ఎంత మందికి నకిలీ పాస్‌పోర్టులు అందాయనే దిశగా పోలీసులు ఆరా తీస్తున్నారు.



## కూలిన బ్రహ్మంగారి ఇల్లు

బ్రహ్మంగారిమఠం,అక్టోబర్29(అక్షరగళం): భారీ వర్షాలకు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి నివాస గృహం మంగళవారం రాత్రి కుప్పకూలింది. కడప జిల్లా కందిమల్లయ్యపల్లె గ్రామంలో ఉన్న ఆయన ఇల్లు దక్షిణ వైపు గోడ కూలిపోయింది. 1979, 1982లో ముగ్గురు యాత్రికులు పాత ఇంటి స్థానంలో గదులు, వరండాను రాతి కట్టడంతో నిర్మించారు. గోడ కూలిపోవడానికి మఠం అధికారుల నిర్లక్ష్యమే కారణమని యాత్రికులు విమర్శిస్తున్నారు. టోకెన్ రూపంలో యాత్రికుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారే తప్ప కనీసం మరమ్మతులు కూడా చేయించకపోవడం బాధకరమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మొంథా ప్రభావంతో తెలంగాణలో వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

దిశానిర్దేశం చేశారు. పలు చోట్ల కల్లాల్లో ధాన్యం ఆరబోసినందున ఎటువంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో ప్రభావం ఎక్కువగా ఉండటంతో పాటు.. హైదరాబాద్, ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నందున అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. గోల్కొండ, కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లు నిలిచిపోవడం.. పలు రైళ్లను దారి మళ్లించినందున ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మొంథా తుపాను ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయం చేసుకోవాలని... కలెక్టర్లు ఆయా బృందాలకు దిశా నిర్దేశర చేయాలని సూచించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని.. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సహాయక శిబిరాలకు తరలించాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రాణ, ఆస్తి, పశు నష్టం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్‌లో ప్రజల నుంచి వచ్చే వినతులు, ఫిర్యాదులపై జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది వెంటనే స్పందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని.. నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు.పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలన్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షించాల న్నారు. వర్షం నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పేర్కొన్నారు. వైద్యారోగ్య శాఖ తగినన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## 8వ వేతన సవరణ గొప్ప నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కృషికి సరైన గుర్తింపు ఇవ్వడమే కాకుండా, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఈ నిర్ణయం కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. వేతన సవరణతో ఉద్యోగుల్లో ఉత్సాహం పెరగడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఉత్పాదకత పెరిగి ప్రజా సేవల నాణ్యత మరింత మెరుగవుతుందన్నారు. ఉద్యోగుల ఆర్థిక స్థితి మెరుగుపడటం ద్వారా దేశీయ వినియోగం పెరిగి, ఆర్థిక వృద్ధికి కూడా ఊతమిస్తుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల సంక్షేమం, ఉద్యోగుల ప్రయోజనాల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. ఆయన పేర్కొంటూ మోదీ గారు నాయకత్వం వహించిన తర్వాత 2016లో 7వ వేతన సవరణ కమిషన్ ద్వారా ఉద్యోగులకు అనుకూలమైన సంస్కరణలు తీసుకువచ్చారు. 2006లో జరిగిన 6వ పీఆర్సీలో కనీస వేతనం రూ.7 వేలుగా ఉండగా, 7వ పీఆర్సీలో దాన్ని రెండున్నర రెట్లు పెంచి రూ.18 వేలుగా నిర్ణయించారు. అంతేకాకుండా, కనీసం 3 శాతం ఇంక్రిమెంట్ తప్పనిసరిగా ఇవ్వాలనే నిర్ణయం కూడా మోదీ ప్రభుత్వంలోనే తీసుకున్నారని గుర్తుచేశారు. ఇప్పుడు 8వ పీఆర్సీ ద్వారా కేంద్ర ప్రభుత్వం మరిన్ని మార్పులు తీసుకువచ్చిందని, ఈ నిర్ణయం ద్వారా 50 లక్షలకు పైగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 65 లక్షలకు పైగా పెన్షనర్లు లబ్ది పొందనున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా ఉద్యోగుల సంక్షేమానికి, ఆర్థికాభివృద్ధికి ద్విగుణీకృత ఉత్సాహాన్ని నింపుతుందన్నారు.

## సిఎం, పిఎం సీటు ఖాళీగా లేదు

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయాల్లో ఏ సీటూ ఖాళీగా లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. నీతీశ్ కుమార్ బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, కేంద్రంలో నరేంద్రమోదీ ప్రధానిగా ఉంటారని వ్యాఖ్యానించారు. బిహార్‌లో దర్భంగాలో బుధవారం జరిగిన ర్యాలీలో అమిత్ షా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, ఆర్జేడీపై ఆయన వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తన కుమారుడు తేజస్వీయాదవ్‌ను ముఖ్యమంత్రిని చేయాలను కుంటున్నారని, కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ తన కుమారుడు రాహుల్ గాంధీని పీఎంను చేయాలనుకుంటున్నారని అమిత్ షా విమర్శించారు. కానీ ఆ రెండు స్థానాలు ఖాళీగా లేవంటూ మహాగఠ్‌బంధన్ పార్టీలను ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ఇచ్చి.. రాష్ట్ర ప్రతిష్ఠను పెంచారని ఈ ఎన్నికల ప్రచారం సందర్భంగా అమిత్‌షా వ్యాఖ్యానించారు. అలాగే పహల్గాం దాడి గురించి ప్రస్తావించారు. ఆ ఉగ్రదాడి జరిగిన వెంటనే మోదీ ఆపరేషన్ సిందూర్‌కు ఆదేశాలు ఇచ్చారని గుర్తుచేశారు.

## రహదారి నిర్మాణాల వద్ద క్యూఆర్ కోడ్

(మొదటి పేజీ తరువాయి)

ఎందుకు స్పందించాలని నితిన్ గడ్కరీ చమత్కరించారు. అందుకే రోడ్లకు సంబంధించిన సమాచారమంతా ప్రజలకు బహిర్గతం చేయాలనే ఉద్దేశంతో ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అప్పుడే రోడ్ల నిర్మాణంలో అవినీతికి పాల్పడే అధికారులకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. రోడ్లపై క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేయడం వల్ల దానిని మంజూరు చేసిన మంత్రి ఎవరు, దాని నిర్మాణం కోసం పనిచేసిన కార్యదర్శులు, కాంట్రాక్టర్లు, ఇంజినీర్లు వారి ఫోన్ నంబర్లు, ఫొటోతో సహా అన్ని వివరాలు ప్రజలకు, విలేకరులకు అందుబాటులో ఉంటాయి. ఆయా రోడ్లపై ఏదైనా సమస్య వస్తే వారు నేరుగా ఆ అధికారులనే ప్రశ్నించే అవకాశం ఉంటుందని అన్నారు. ఇది ప్రధానంగా ప్రజల్లో బాధ్యతను పెంచుతుందని, వివరాలు తెలుసుకునే వీలుంటుందని అన్నారు.

## మూసీనదికి వరదపోటు - ఏడుగేట్లు ఎత్తి నీటి విడుదల

నల్లగొండ,అక్టోబర్29(అక్షరగళం): నల్లగొండ జిల్లా కేతేపల్లి మండల పరిధిలోని మూసీ నదికి వరద పోటెత్తింది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో పాటు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నుంచి మూసీకి భారీగా వరద నీరు వచ్చి చేరుకుంటుంది. ఈ నేపథ్యంలో మూసీ ప్రాజెక్టు ఏడు గేట్లను 4 అడుగుల మేర ఎత్తి దిగువకు 20 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మూసీ ప్రాజెక్టు 3, 4, 5, 6, 8, 10, 12 క్రస్ట్ గేట్లను 4 అడుగుల మేర ఎత్తినట్లు అధికారులు తెలిపారు. గేట్లను ఎత్తడంతో దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. జూలూరు- రుద్రవెల్లిలో లెవల్ బ్రిడ్జి వద్ద మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో పోచంపల్లి- బీబీనగర్ మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు బీబీనగర్, భువనగిరికి వెళ్లేందుకు పెద్ద రావులపల్లి నుండి చుట్టూ తిరిగి వెళుతున్నారు. మూసీ ఉధృతితో అధికారులు ఇరు వైపులా భారీ కేడ్లు ఏర్పాటు చేశారు.



తెలుగు దినపత్రిక

https://aksharagalam.com

అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

తెలంగాణ రౌండప్


# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

## - ఎస్సై కురుమూర్తి



**వెల్దండ అక్టోబర్ 28 (అక్షర గళం):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై కురుమూర్తి సూచించారు పురాతమైన మట్టి ఇండ్లల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలు ఎవరు కూడా చెరువులు వాగులు ప్రవహిస్తున్న ప్రదేశంలోనికి వెళ్లకూడదని కరెంటు స్తంభాలకు దూరంగా ఉండాలని ఎస్సై కురుమూర్తి తెలిపారు.



# జన్మభూమి కాలనీలో కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ పాదయాత్ర

**కూకట్పల్లి అక్టోబర్ 29 (అక్షర గళం):**

124 అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని జన్మభూమి కాలనీ లో డ్రైనేజ్ మరియు సీసీ రోడ్లకు సంబందించిన సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ కాలనీ లో పర్యటించి సమస్యలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జన్మభూమి కాలనీలో ఇప్పటికే రోడ్లు, డ్రైనేజ్ మరియు త్రాగునీరు వంటి అన్ని మౌలిక



సదుపాయాలు కల్పించామని అన్నారు. కొంతమేర డ్రైనేజ్ మరియు సీసీ రోడ్లకు సంబందించిన పెండింగ్ వర్క్స్ ఉన్నాయని, వాటిని కూడా త్వరలో పూర్తిచేస్తామని అన్నారు. జన్మభూమి కాలనీ కి ఇప్పటికే మూడు వందల మీటర్ల డ్రైనేజి లైన్ శాంక్షన్ అయ్యి ఉంది కాబట్టి వెంటనే నిర్మాణ పనులను ప్రారంభించి అతిత్వరలో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. కొన్ని గల్లీలలో నిర్మాణ దశలో ఉన్న భూగర్భ డ్రైనేజీ లైన్ (యూజీడీ) నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని తెలియచేసారు. డ్రైనేజీ లైన్స్ నిర్మాణ పనులు పూర్తైయినా తరువాత సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శివ, రెహ్మాన్, నాగరాజు, బాలకృష్ణ, రాము, బీముడు,మహేష్, తిరుపతి, రామకృష్ణ, శివ, ప్రవీణ్, పెద్ద రాజు, సోమయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఈ రోడ్డుపై ప్రయాణం సాగించేదెలా..?

**ఆమనగల్లు, అక్టోబర్ 29 (అక్షర గళం):** ఆమనగల్లు- పోలేపల్లి వెళ్ళే రోడ్డు గతుకుల మయంగా మారింది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఆ గుంతలు మరింత లోతుగా ఏర్పడడంతో ఈ రోడ్డుపై రాకపోకలకు నరకయాతన పడాల్సి వస్తోందని వాహనదారులు



ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డిపల్లి నుంచి మాడ్గుల మండలం చంద్రాయణపల్లి వరకు ఉన్న రోడ్డు అడుగడుగునా గుంతలు ఏర్పడి రోడ్డంతా ధ్వంసమయ్యింది. రోడ్డు ఆధునీకరణకు నిధులు మంజూరైనా పనులు మాత్రం ప్రారంభం కాలేదు. కనీసం మరమ్మతులు చేసి రోడ్డు బాగుచేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# కొత్త మారుతి విక్టోరిస్ కారును లాంచ్ చేసిన దశరథ్ నాయక్

**ఆమనగల్లు, అక్టోబర్ 29 (అక్షర గళం):** కడ్తాల్ మండల కేంద్రంలో మారుతి షోరూంలో నూతనంగా వచ్చిన మారుతి విక్టోరిస్ కారును మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా బుధవారం లాంచ్ చేశారు. ఈ సందర్భంగా దశరథ్




నాయక్ మాట్లాడుతూ.. సామాన్య కుటుంబాలకు అందుబాటు ధరల్లో మారుతిలో ఉంటాయన్నారు. మంచి మైలేజ్ వస్తుందని అన్నారు. చిన్న, పెద్ద కుటుంబాలకు అందుబాటులోని ధరల్లో కొనుగోలు చేయొచ్చన్నారు. అనంతరం కారును కొనుగోలు రిబ్బన్ కట్ చేసి వాహనాన్ని ప్రారంభించారు. తమ పిలుపుమేరకు నూతన కారుని ప్రారంభించడానికి వచ్చిన దశరథ్ నాయక్ ని శాలువాతో సన్మానించారు. అదేవిధంగా షోరూం నిర్వాహకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ శారద పాండు నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు పాండు నాయక్, నాయకులు మహేష్, షోరూం స్టాప్ మేనేజర్ ఏ విఎన్ రెడ్డి, రఘు, శీను, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# చినుకు పడితే చిత్తడే..

● బురదమయంగా మారిన రోడ్లు ● ఇబ్బందులు పడుతున్న ప్రజలు, వాహనదారులు

**ఆమనగల్లు, అక్టోబర్ 29 (అక్షర గళం):**

ఆమనగల్లు పట్టణంలో గల కాలనీల రోడ్లన్నీ బురద మయంగా మారి ప్రజలు, వాహనదారులు వెళ్లలేని దుస్థితి నెలకొంది. వర్షా కాలం ప్రారంభమైతే చాలు రోడ్లన్నీ చినుకు పడితే చిత్తడిగా మారుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో ప్రధాన రోడ్లు మినహా మిగిలిన రోడ్లన్నీ వర్షాకాలంలో చిన్నపాటి వర్షానికే బురదమయంగా మారుతున్నాయి. రోడ్లపై వర్షపు నీలవడంతో దోమలకు ఆవాసాలుగా మారి సీజనల్ వ్యాధులు మరింత పెరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో వర్షం నీరు నిల్వ ఉండడం, మురుగు నీరు ఇళ్ల మధ్యలో చేరడంతో సీజనల్ వ్యాధుల ముప్పు పొంచి ఉంది. వర్షాకాలం దోమల నివారణకు అధికారులు చర్యలు చేపట్టాలని, రోడ్లు, డ్రెయినేజీ నిర్మించేలా ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని కాలనీల ప్రజలు కోరుతున్నారు.

### రోడ్ల సౌకర్యం కల్పించాలి

పట్టణంలోని వివిధ కాలనీలకు రోడ్లు, డ్రెయినేజీ సౌకర్యం కల్పించాలి. వర్షాకాలం రోడ్లపైనే నిలిచి బురదమయంగా మారుతున్నాయి. రోడ్లపైనే నడవలేని దుస్థితి నెలకొని ఉంది. వాహనాలపై వెళ్లాలంటే భయపడాల్సి వస్తుంది. కాలనీల అభివృద్ధికి అధికారులు చర్యలు చేపట్టాలి.



**- బి.ఉదయ్, విద్యానగర్ కాలనీ యూత్ ప్రెసిడెంట్**



# ఉధృతంగా ప్రవహిస్తున్న బైరాపూర్ వాగు

## ●రాకపోకలు బంద్

**వెల్దండ, అక్టోబర్ 29 (అక్షర గళం):**

వెల్దండ మండల పరిధిలోని బైరాపూర్- వెల్దండ ప్రధాన రహదారిపై ఉన్న వాగు ఉధృతంగాప్రవహిస్తుండడంతో బైరాపూర్ నుండి వెల్దండ మండలానికి రాకపోకలు అంతరాయం ఏర్పడింది రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు ఉధృతంతో బైరాపూర్ నుండి వెల్దండకు రాకపోకలు నిలిచిపోయాయి.



వాగుపై నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తుంది. వాగు పై ఉన్న సిమెంటు గుణాలకు రెండు పక్కల వేసిన మట్టి వర్షాలకు కొట్టుకు పోయింది. దీంతో వాహనదారులు ప్రజలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

ఈ రోడ్డుపై ప్రయాణించవద్దని ఎస్సై కురుమూర్తి తెలిపారు బొల్లంపల్లి గాన్ గట్టు తండా వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది వాగులను పరిశీలించి ఇరువైపులా పోలీసులు భారీ గేట్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై కురు మూర్తి వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప బయటకు రావద్దని వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడం పట్ల రోడ్డుపై ప్రయాణించవద్దని ఎస్సై కురుమూర్తి తెలిపారు.

# అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌కు అధికారం

## - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆమనగల్లు, అక్టోబర్ 29 (అక్షర గళం):**

రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని నమ్మిన ప్రజలు అధికారం ఇచ్చారని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. యూసుఫ్ గూడా డివిజన్ లోని పలు కాలనీలలో బుధవారం ప్రచారం నిర్వహించిన ఆయన మాట్లాడారు.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే జూబ్లీహిల్స్ అభివృద్ధి జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేసి గెలిపిస్తారని తెలిపారు. బీఆర్ఎస్ నాయకుల




అసత్య ప్రచారాన్ని ఓటర్లు నమ్మే స్థితిలో లేరని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతిని ప్రజలు ఇంకా మరిచిపోలేదని ఆయన స్పష్టం చేశారు. స్థానికుడు, ప్రజల కష్టసుఖాల్లో అందరికీ ఎప్పుడూ అండగా ఉండే నవీన్ యాదవ్ ను గెలిపించుకుంటే జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఊహించని విధంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.

కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మండ్లి రాములు, జిల్లా నాయకులు కృష్ణ నాయక్, మాజీ సర్పంచ్లు ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం, కడమోని శ్రీశైలం, డైరెక్టర్ చేగురి వెంకటేష్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్, విజయ్ నాయక్, రామక్రిష్ణ, పత్య నాయక్, జైపాల్, రాజ్య నాయక్, పత్య తదితరులు పాల్గొన్నారు.

# దేశానికే రోల్ మోడల్‌గా తెలంగాణ మాజీ సర్పంచుల పనితీరు

- మాజీ సర్పంచులకు ఎన్ఐఆర్డి ప్రతినిధులు, వివిధ రాష్ట్రాల అధికారుల ప్రశంసలు
- రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ్మా రెడ్డి
- గ్రామపంచాయతీల అభివృద్ధికి సొంత ఆదాయ వనరులు కీలకం



**ఆమనగల్లు, అక్టోబర్ 29 (అక్షర గళం):**

గ్రామపంచాయతీల అభివృద్ధి సొంత ఆదాయ వనరులపై ఆధారపడి ఉంటుందని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. జాతీయ గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీరాజ్ శాఖ, రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో వికాస్ ఆడి టోరియంలో హర్యానా, మహారాష్ట్ర, జారండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన పంచాయతీరాజ్ సీనియర్ అధికారులతో ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్‌లో లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి పాల్గొన్నట్లు తెలిపారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ద్వారా గ్రామపంచాయతీకి ఉన్న వివిధ అధికారాలు, వినియోగాల గురించి వివరించినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ ద్వారా సొంత ఆదాయ వనరుల పెంపులో భాగంగా ఇంటి పన్ను, వినోదపు పన్ను, వారాంతపు సంత,వృత్తి వ్యాపార లైసెన్సుల మంజూరి ద్వారా వచ్చె వివిధ ఆదాయ వనరుల వివరాలు మరియు పన్నుల వసూలుకు తీసుకున్న జాగ్రత్తల గురించి వివరించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాలకు చెందిన 40 మంది అధికారులు మరియు కన్సల్టెంట్లు పాల్గొన్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీల అభివృద్ధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల భాగస్వామ్యంతో పాటు సొంత ఆదాయ వనరుల కూర్పు కూడా చాలా ముఖ్యమని తెలిపినట్లు అన్నారు. అదే విధంగా గ్రామపంచాయతీల అభివృద్ధి పాలక వర్గం సమిష్టి కృషి మరియు ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమని అన్నారు. తెలంగాణలో తాజా మాజీ సర్పంచులు చేసిన అభివృద్ధికి దేశవ్యాప్తంగా గుర్తింపు లభించిందని తదనుగుణంగానే రాష్ట్రానికి ఎన్నో జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులు అందాయని తెలిపారు. తాజా మాజీ సర్పంచుల పనితీరును వివిధ రాష్ట్రాల అధికారులు ప్రశంసించినట్లు తెలంగాణ గ్రామాలలో జరిగిన అభివృద్ధి దేశానికి రోల్ మోడల్ అని కితాబునిచ్చినట్లు తెలిపారు. కార్య క్రమంలో కార్యక్రమ నిర్వాహకులు ప్రొఫెసర్లు దిలీప్ కుమార్ పాల్, అంజన్ కుమార్ బాంజియా, అన్నా దొరై, అజిత్ కుమార్, ఆశాలత, ఉపేందర్, రాజేందర్, విద్యులత తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

# కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలకు మిగిలింది నిరాశే

**జూబ్లీహిల్స్ , అక్టోబర్ 29, (అక్షరగళం):**

ప్రజలు ఆశించిన మార్పు రాలేదని, కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలకు మిగిలింది నిరాశ మాత్రమేనని కేంద్ర బొగ్గు, గనుల శాఖమంత్రి ,సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యులు కిషన్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో బుధవారం షేక్‌పేట్ డివిజన్‌లో బీజేపీ బూత్ అధ్యక్షులు,శక్తి కేంద్ర ప్రముఖులు,డివిజన్ అధ్యక్షులు,క్లస్టర్ ఇంచార్జ్, బూత్ ఇన్చార్జిలతో నిర్వహించిన సమావేశానికి కేంద్ర బొగ్గు, గనుల శాఖమంత్రి ,సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యులు కిషన్ రెడ్డి,జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ,షేక్ పేట్ డివిజన్ ఇన్చార్జులు బంగారు ప్రకాశ్,రఘునాథ్ రావు, మాజీ డిప్యూటీ మేయర్, రాష్ట్ర నాయకులు సుభాష్ చంద్ర ,షేక్ పేట్ డివిజన్ అధ్యక్షులు రాకేష్ హాజరై ఎన్నికల ప్రచార తీరును పరిశీలించి,గెలుపే లక్ష్యంగా చేపట్టవలసిన ప్రచార తీరును బీజేపీ నాయకులు,కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి నాయకుడు, కార్యకర్త వారికి కేటాయించిన ప్రాంతాల్లోని ఓటర్లను క్షేత్రస్థాయిలో కలుసుకొని ప్రజలతో మమేకమై, బీజేపీ అభివృద్ధి విధానాలు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. గెలుపోటములను నిర్ణయించేది ఒక్క ఓటేనని గుర్తుచేసి,

కేంద్ర బొగ్గు, గనుల శాఖమంత్రి, సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యులు కిషన్ రెడ్డి



జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బీజేపీ క్లస్టర్ ఇంచార్జ్‌లు,బూత్ ఇంచార్జ్‌లు , స్థానిక నాయకులు సమన్వయంతో ప్రతి ఓటరిని సంప్రదించి అధిక పోలింగ్ జరగేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన "ఆరు గ్యారెంటీలు మోసపూరితమైనవని, వాటి వాస్తవ స్థితిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తదని అన్నారు ప్రజలతో మమేకమవుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధిపై చూపిన నిర్లక్ష్యాన్ని వివరించానని తెలిపారు.

నవంబర్ 11న జరగబోయే ఉపఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించేలా కోఆర్డినేటర్లు, ఇంచార్జ్‌లు, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నేటి కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనలో పెద్ద తేడా లేదని, ప్రజల మేలు కోసం నిజమైన సంకల్పం ఉన్న ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు ఇప్పటికే బీజేపీ పాలననే కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివసింగ్ రాందీన్, సీనియర్ నాయకులు వసంతకుమార్ యాదవ్, స్వామి గౌడ్, వరలక్ష్మి ధీరజ్, దినేష్ యాదవ్, రాఘవేంద్ర, మోహన్ రెడ్డి, దుర్గారామ్, స్థానిక బీజేపీ నాయకులు, బూత్ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, బూత్ ఇంచార్జ్‌లు, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# చెరువులు ఫుల్.. ప్రజల్లో జోష్

- భారీ వర్షాలతో పూర్తిస్థాయిలో నిండిన చెరువులు
- అలుగు పోస్తున్న ఆమనగల్లు సుర సముద్రం చెరువు
- యాసంగి సాగుకు డోకా లేదంటున్న రైతులు

**ఆమనగల్లు, అక్టోబర్ 29 (అక్షర గళం):**

కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు ఉధృతంగా అలుగు పోస్తున్నాయి. దాంతో ఆ వరద నీరు దిగువన ఉన్న చెరువుల్లోకి ప్రవహిస్తుంది.

### పుష్కలంగా భూగర్భజలాలు

ఆమనగల్లు, చరికొండ, వెల్జాల్ చెరువులు నిండడంతో వచ్చే మూడేళ్లపాటు ఈ ప్రాంతంలో సాగు, తాగునీటికి డోకా ఉండదు. సాధారణంగా ఈ చెరువుల్లో సగం వరకు నీరున్నా వీటి పరిధిలో ఉన్న గ్రామాలలకు భూగర్భ జలాలు సమృద్ధిగా లభిస్తాయి. అలాంటిది పూర్తిగా నిండి



పూర్తిస్థాయిలో నిండాయి. దాంతో యాసంగి సాగుకు డోకా ఉండదని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీలోని సుర సముద్రం చెరువు ప్రస్తుతం నిండి అలుగు పారుతుంది.

రెండు వారాల క్రితమే అలుగు పూర్తి స్థాయిలో నిండిన చెరువులు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో అలుగుపోస్తుండడంతో ఇక పుష్కలంగా నీరు దొరుకుతాయని రైతులు పేర్కొంటున్నారు. వేసవిలో ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేసే పరిస్థితి నుంచి పట్టణ ప్రజలకు విముక్తి లభించనుంది. వ్యవసాయ బోర్లలోనూ సరిపోను సాగునీరు అందుబాటులో ఉంటుందని రైతులు చెబుతున్నారు.

# వర్షాల వేళ.. క్షేత్ర స్థాయిలో పర్యటించిన జీహెచ్ఎంసీ కమిషనర్, హైడ్రా కమిషనర్‌లు

- నగర రహదారులపై నీరు నిల్వకుండా చూడాలంటూ ఆదేశం
- లక్డికపూల్‌లో పైపు లైను పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచన

**హైదరాబాద్, అక్టోబరు 29, (అక్షర గళం):**

మొంథా- తీవ్ర తుపానుతో గ్రేటర్ హైదరాబాద్ లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో లక్డికపూల్ పరిసర ప్రాంతాలను బుధవారం హైడ్రా, జీహెచ్ ఎంసీ కమిషనర్లు ఏవీ రంగనాథ్, ఆర్ వీ కర్ణన్‌లు సంయుక్తంగా పరిశీలించారు. మాసబ్ ట్యాంకు నుంచి లక్డికపూల్‌వైపు వస్తున్నప్పుడు మెహదీ ఫంక్షన్ హాల్ వద్ద వర్షపు నీరు రోడ్డు మీద నిలవడానికి కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ వర్షపు నీరు నిలవడంతో తీవ్ర ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని.. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని ఇరువురు కమిషనర్లు అధికారులను ఆదేశించారు.



ఇప్పటికే ఇక్కడ ఇరు వైపులా రోడ్డును తవ్వి రెండు ఫీట్ల విస్తీర్ణంతో ఉన్న పైపులైన్లను వేశామని.. వాటికి మహవీర్ ఆసుపత్రి పరిసరాలతో పాటు చింతలబస్తీ ప్రాంతాల నుంచి వచ్చిన మురుగు, వరద నీటిని అనుసంధానం చేయాల్సినవసరం ఉందన్నారు. త్వరితగతిన ఈ పనులు కూడా పూర్తి చేయాలని సూచించారు. ఈలోగా మహవీర్ ఆసుపత్రి ముందు నుంచి మెహిదీ ఫంక్షన్ హాల్ వరకు రోడ్డుకు పక్కగా ఉన్న పైపులైన్లలో పేరుకు పోయిన మట్టిని తొలగిస్తే.. సమస్య చాలా వరకు పరిష్కారం అవుతుందని కమిషనర్లు సూచించారు.

ఒకటి రెండు రోజుల్లో ఈ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ పోలీసులు కూడా సహకరించి పైపులైన్ల అను సంధాన పనులు త్వరగా జరిగేలా సహకరించాలని సూచించారు. లకడికాపూల్ పరిసరాలను సందర్శిం చిన వారిలో హైడ్రా అదనపు సంచాలకులు వర్ల పాపయ్య, ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్ కమిషనర్లతో పాటు ఉన్నారు.

# కన్నుల పండువగా దేవతామూర్తుల ప్రతిష్టాపన కార్యక్రమం

**కీసర,అక్టోబర్ 29, (అక్షర గళం):**

నాగారం పురపాలక సంఘం పరిధిలోని ఎస్ వి నగర్ రోడ్ నెంబర్ 8 లో శ్రీ లక్ష్మీ గణపతి అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానంలో బుధవారం శ్రీ కోదండ రామాంజనేయ స్వామి,శ్రీ వల్లి దేవ సేనా సహిత సుబ్రహ్మణ్యస్వామి,నాగబంధ, మృత్యుంజయ,మేధా దక్షిణా



మూర్తి, అభయాంజనేయ, నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజా, పుణ్యాహవాచనం, రుద్రాభిషేకం,రుద్రహోమం,చండీ పారాయణాలు, చండీ హోమం,గర్తన్యాసం,యంత్ర ప్రతిష్ఠ బింబప్రతిష్ఠ, నేత్రోన్మీలనం, బలిహరణ,ప్రాణప్రతిష్ఠ,కళాన్యాసం, కుంభాబిషేకం, పూర్ణాహుతి,శాంతి కళ్యాణం అన్నసమారాధన కార్యక్రమాలను నిర్వహించారు.సప్త సహస్రాధిక ప్రతిష్ఠాపనాచార్యులు జక్కి కృష్ణావధాని,

నరహరి అవధాని,పిరాట్ల హేమదుర్గా రామకృష్ణ శర్మ,హరిపవన కుమార శర్మలచే వింశతి (20) సంఖ్యాక ఋత్విగ్వరేణ్యులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఎంవిఎల్ఎన్ శాస్త్రి, ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ,సహాయకులు జమ్మలమడక శ్రీరమణ శర్మ,ఆలయ అధ్యక్షులు దాచా శ్రీనివాస్ గుప్తా ఎర్రం ఈశ్వరయ్య గుప్త, లింగా నాగేంద్రగుప్త, పీవీవీ.సత్యనారాయణ నరసింహ స్వామి గౌడ్,గంగిరెడ్డి నరేందర్ రెడ్డి, మారెళ్ల వెంకటేశ్వరావు, వి.నర్సింహా స్వామి గౌడ్,ఆంజనేయ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



# నిండి ప్రవహిస్తున్న గొనవోని చెరువు

**వెల్దండ అక్టోబర్ 29 (అక్షర గళం):** ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు వాగులు పూర్తిస్థాయిలో నిండి ప్రవహిస్తున్న వెల్దండ మండల కేంద్రంలోని గొనవోని చెరువు నిండి అలుగు పారుతుంది ప్రవహిస్తున్నది. నిండుకుండల నుండి ప్రవహిస్తున్న గొనవోని చెరువుని వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఏఈ మాల్యా నాయక్‌లు చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ.. ఈ చెరువు 2009 సంవత్సరంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో నిండి మళ్లీ ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో నిండిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొయ్యల పుల్లయ్య ఎండి రషీద్ గుద్దేటి కిష్టాల్ క్రాంతి మట్ట భరత్ గౌడ్, రైతులు చిమ్ముల నందు, శిలా రవి, నాప వెంకటయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# అనుమతి లేని బహుళ అంతస్తులపై చర్యలు తీసుకోవాలి


**- బీజేపీ నేత ఆకుల సతీష్**

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 29(అక్షర గళం):**

ప్రభుత్వ స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండ నిర్మిస్తున్న బహుళ అంతస్తులపై చర్యలు తీసుకోవాలని



బీజేపీ నేత ఆకుల సతీష్ అన్నారు. ప్రభుత్వ స్థలంలో ఎలాంటి మున్సిపల్, రెవెన్యూ అనుమతులు లేకుండా అనుమతి కోసం అప్లై చేసినానని భారీ భవన నిర్మాణం జరుగుతున్న అధికారులు చర్యలు తీసుకోకపోవడం పై



ఆర్డిఓకు బీజేపీ నేత ఆకుల సతీష్ ఫిర్యాదు చేశారు. సర్వేనెంబర్ 90 లోని నిజాంపేట్ బృందావన్ కాలనీ నందు దాదాపు 500 గజాల ప్రభుత్వ స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండ బహుళ అంతస్తులు చేపడుతున్నారన్నారు. ఇప్పటివరకు రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూములు భవన్ నిర్మాణాన్ని కూల్చివేసి స్వాధీనం చేసుకోకపోవడంపై ఆర్డీవోకు ఫిర్యాదు చేశామన్నారు. మున్సిపల్ అధికారులతో మరొకసారి మాట్లాడగా సెంట్రింగ్ తొలగించడం జరిగింది. తక్షణమే మొత్తం కన్స్ట్రక్షన్ కూల్చివేసి ప్రభుత్వమే స్వాధీనం చేసుకుని పార్క్ చేయాలని డిమాండ్ చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సారెడ్డి భూపతి రెడ్డి

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 29 (అక్షర గళం):**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి వివాహ వేడుకల్లో మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఓబీసీ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ భరత్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ చిరంజీవి, ఎన్ఎంసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మహేష్, పంగా శ్రీనివాస రావు, సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



తెలుగు దినపత్రిక https://aksharagalam.com
అక్షరగళం
ప్రతి అక్షరం ప్రజల కోసం
గురువారం 30, అక్టోబర్ 2025

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**- మంత్రి పొన్నం ప్రభాకర్**

**ఆమనగల్లు, అక్టోబర్ 29 (అక్షర గళం):** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల పరిధిలోని రావిచేడ్ గ్రామానికి చెందిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు బుధవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి మంత్రి పొన్నం ప్రభాకర్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని, కష్టపడే



కార్యకర్తలకు సముచిత స్థానం ఉంటుందన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు బీచ్య నాయక్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి రవికాంత్ గౌడ్, పార్టీలో చేరిన వారు జగన్ చారి, విక్రమ్ చారి, వినోద్ చారి, బ్రహ్మ చారి, సునీల్, ఉపేందర్, రాకేష్ రెడ్డి, శివాజీ, ముజీబ్, గౌసొద్దీన్, మహేష్, శ్రీను, ప్రవీణ్, రాజు, నరేష్, ముఖేందర్ చారి, దేవేందర్, శివకర్ర కుమారి, శివారెడ్డి, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 29, (అక్షర గళం):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి లో మాజీ కార్పొరేటర్ ఆగం పాండు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఫిషరీస్



కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి, మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి లు పాల్గొని ప్రారంభించారు.

# మరో 51మంది మావోల లొంగుబాటు

**రాయ్‌పూర్,అక్టోబర్29(అక్షరగళం):** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో 51మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 20మందిపై మొత్తంగా రూ.66 లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు బుధవారం ప్రకటించారు. 51మందిలో తొమ్మిది మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన వారిలో పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పిఎల్‌జిఎ)





బెటాలియన్ నెంబర్01 మరియు నెంబర్లు 01,02 మరియు 05కు చెందిన ఐదుగురు సభ్యులు, ఏరియా కమిటీ మరియు గ్రూప్‌కు చెందిన ఏడుగురు సభ్యులు ఉన్నారు. స్థానిక సంస్థ స్క్వాడ్ (ఎల్ఓఎస్) గ్రూప్‌కు చెందిన ముగ్గురు సభ్యులు, ఒక మావోయిస్టు గ్రూప్ కమాండర్, మావోయిస్టుల బృందానికి చెందిన 14మంది సభ్యులు, 20మంది దిగువ స్థాయి సభ్యులు ఉన్నారని బీజాపూర్ ఎస్‌పి తెలిపారు. 2024 జనవరి నుండి, బీజాపూర్‌లో మొత్తం 650మంది మావోయిస్టులు జనజీవన స్రవంతిలో చేరారని, ఎన్‌కౌంటర్లలో 196మంది మరణించారని అన్నారు. 986మంది మావోయిస్టులను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు.

# తుఫాన్‌తో విద్యుత, రవాణాకు తీవ్ర నష్టం

**సత్వర చర్యలతో విద్యుత్ పునరుద్ధరణ**

**అధికారులతో సమీక్షించిన మంత్రి అచ్చన్న**

**అమలాపురం,అక్టోబర్29(అక్షరగళం):** మొంథా తుపాను తీవ్రత ఊహించినంతగా లేకపోయినప్పటికీ విద్యుత్తు సరఫరా, రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగించిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. బుధవారం అమలాపురం కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షించారు. ఈదురు గాలుల వల్ల కోనసీమ జిల్లావ్యాప్తంగా 300 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయని, వాటి పునరుద్ధరణ పనులు దాదాపు పూర్తయ్యాయని, ప్రతి ఇంటికి విద్యుత్ సరఫరా



పునరుద్ధరిస్తున్నామన్నారు. జిల్లావ్యాప్తంగా 134 కిలోమీటర్ల మేర రహదారులపై నేలకొరిగిన భారీ వృక్షాలను తొలగించి రాకపోకలు పునరుద్ధరించినట్టు చెప్పారు. ఆర్టీసీ బస్సుల రాకపోకలు యథావిధిగా సాగించనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 400 పునరావాస కేంద్రాలు నిర్వహించి 10,150 మందికి ఆశ్రయం కల్పించినట్టు చెప్పారు. వీరిలో కుటుంబానికి రూ.3 వేల చొప్పున, ఒంటరి సభ్యులకు రూ.1000 చొప్పున పరిహారం పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. గత ఐదు రోజులుగా సముద్రంలో చేపల వేటకు వెళ్లకుండా జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు, చేనేత కార్మికులకు కుటుంబానికి 50 కిలోల చొప్పున ఉచితంగా బియ్యం పంపిణీ చేయాలని సీఎం ఆదేశించారని స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా సుమారు 20 వేల ఎకరాల్లో వరి పంట నష్టం జరిగిందని ప్రాథమికంగా అంచనా వేసినట్టు చెప్పారు.

సమావేశంలో మొంథా తుపాను సహాయక చర్యల ప్రత్యేక అధికారి వి.విజయరామరాజు, జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, ఎంపీ జి.హరీష్ మాధుర్, ఎస్పీ రాహుల్ మీనా, జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఎమ్మెల్యేలు అయితాబత్తుల ఆనందరావు, నిమ్మకాయల చినరాజప్ప, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మెట్ల రమణబాబు, డీఆర్వో కె.మాధవి తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలతో నష్టపోయిన పత్తి, వేరుశనగ రైతులను ఆదుకోవాలి

**వెంటనే సహాయక చర్యలను చేపట్టాలని దెబ్బతిన్న పంటలకు ఎకరానికి రూ.25 వేలు నష్టపరిహారం ఇవ్వాలి**

**బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, కుప్పగండ్ల మాజీ సర్పంచ్ మోక్తాల శేఖర్ ముదిరాజ్**

**వెల్దండ, అక్టోబర్ 29 (అక్షర గళం):** భారీ వర్షాలతో అతలాకుతలమైన రైతాంగాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని టిఆర్ఎస్ జిల్లా నాయకుడు, కుప్పగండ్ల మాజీ సర్పంచ్ మోక్తాల శేఖర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన వెల్దండ మండల కేంద్రంలోనీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పత్తి వేరుశనగ పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.. అందుకు గాను వెంటనే అధికార



యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి గ్రామాల్లో రైతుల పండించిన పంటలు నష్టపోయిన తీరును గుర్తించాలని డిమాండ్ చేశారు.. నష్టపోయిన పత్తి వేరుశనగ, పంటలను అంచనావేసి రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు.. ఇప్పటికే రైతుబంధు సరిగ్గా లేక పంటలు పండక పోవడంతో నష్టాల పాలైన రైతులకు మునిగే నక్క మీద తాటికాయ పడ్డట్లుగా భారీ వర్షాలతో పత్తి వేరుశనగ దెబ్బతిని తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉందని ఆయన అన్నారు.. పంటలు దెబ్బతిన్న రైతులకు ఎకరానికి రూ. 25 వేలు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు..అదేవిధంగా భారీ వర్షాల కారణంగా గ్రామాల్లో చాలా చెట్లు విరిగిపడ్డాయని రోడ్లు ,వంతెనలు తెగిపోయాయని వాటి మరమ్మతులు వెంటనే చేపట్టాలని మోక్తాల శేఖర్ డిమాండ్ చేశారు.. ఈ సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు..

# తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత

**వరంగల్- ఖమ్మం ప్రధాన రహదారిపై భారీగా వరదనీరు**

**వరంగల్,అక్టోబర్29(అక్షరగళం):** మొంథా తుపాను ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు వరంగల్- ఖమ్మం ప్రధాన రహదారిపై భారీగా వరదనీరు చేరింది. ప్రధాన రహదారిపై వర్షం నీరు చేరటంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. దీంతో ఆ రహదారిని పోలీసులు తాత్కాలికంగా మూసివేశారు. వరంగల్‌లోని శివనగర్, మైసయ్య నగర్, ఎన్ఎన్ నగర్, లక్ష్మీగణపతి, విశ్వనాథ్ కాలనీ, కాశీబుగ్గ, వివేకానంద కాలనీ, స్టేషన్‌రోడ్, బట్టల బజార్‌లో రోడ్లపైకి వరదనీరు చేరింది. వరంగల్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద నీరు బారీగా నిలిచింది. శివనగర్‌లో రహదారిపై వరద నీటితో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. వరంగల్ బస్టాండ్ చెరువును తలపిస్తోంది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీ వర్షాల దృష్ట్యా హనుకొండ కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. సహాయక చర్యల కోసం 79819 75495 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. వరంగల్ జిల్లా క్లలెడలో అత్యధికంగా 34 సెం.మీ వర్షపాతం నమోదైంది. హనుమకొండ, వరంగల్, మహబూబ్ బాద్, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, కరీంనగర్, సిరిసిల జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ తాజాగా రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, సూర్యాపేట, జగిత్యాల, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ అయ్యాయి. ఖమ్మం- మహబూబాబాద్ జిల్లాల మధ్య నిలిచిన రాకపోకలు. ఖమ్మం- మహబూబాబాద్ జిల్లాల మధ్య వాల్యాతండా సమీపంలోని వంతెనకు ఆనుకుని ఆకేరు వాగు ప్రవహిస్తోంది. దీంతో ఇవాళ సాయంత్రం నుంచి రెండు జిల్లాల మధ్య అధికారులు రాకపోకలు నిలిపివేశారు.

'మొంథా' తుపాను వాయుగుండంగా బలహీనపడింది. గడచిన 6 గంటలుగా ఇది 12 కి.మీ వేగంతో కదులుతోంది. తెలంగాణ భూభాగంపై దీని ప్రభావం కొనసాగుతోంది. భద్రాచలానికి 50 కి.మీ, ఖమ్మం జిల్లాకు 110 కి.మీ దూరంలో ఇది కేంద్రీకృతమైంది. ఒడిశాలోని మల్కన్‌గిరికి 130 కి.మీ దూరంలో ఉంది. ఉత్తర వాయవ్య దిశగా కదిలి క్రమంగా బలహీనపడనుంది. దీని కారణంగా రాగల 12 గంటల్లో తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లో భారీ వర్షాలు పడనున్నాయి. తెలంగాణలో ఒకట్రెండు ప్రాంతాలకు ఆకస్మిక వరద హెచ్చరికలను విశాఖ వాతావరణ కేంద్రం జారీ చేసింది. పలు ప్రాంతాల్లో 35-45 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది.







# 10 కోట్ల విలువైన పార్క్ స్థలాన్ని రక్షించి,


# ఫెన్సింగ్ వేసిన హైడ్రా

**హైదరాబాద్, అక్టోబరు 29, (అక్షర గళం):** నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో సర్వేనెంబర్ 93, నిజాంపేట్ ,బృందావన్ కాలనీనందు 20 గుంటల స్థలం పార్కుగా పేర్కొంటూ 2020లో కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చిన మున్సిపల్ అధికారులు అభివృద్ధి చేయకపోవడం వల్ల కబ్జాదారులు రెండు నెలల కిందట ఆక్రమించుకోవడానికి ప్రయత్నంపై కాలనీ వాసులు, ఆకుల సతీష్ టీం అడ్డుకున్నారు. హైడ్రాధికారుల ఒత్తిడి మేరకు ఫిర్యాదు ప్రకారం బాచుపల్లి పోలీస్లు కేసు నమోదు చేయడమే కాకుండా, రెండు నెలల్లోనే పార్కు సంబంధించిన ఆర్డీవో కలెక్టర్‌ని కలిసి ఫిర్యాదు మేరకు డిఐ సర్వే పూర్తి చేసి పార్కు ప్రభుత్వ స్థలంగా గుర్తించి స్కెచ్ ప్లాన్ ఇవ్వడం దాని సంబంధించిన అన్ని పత్రాలతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ నీ కలిసి మెమొరుండం ఇవ్వడంతో హైడ్రా కమిషనర్ హామీ ఇచ్చిన విధంగా బుధవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ సార్ ఉత్తర్వుల మేరకు సీఐ నరేష్ ఆధ్వర్యంలో పార్క్ స్థలానికి ఫెన్సింగ్ వేసి, ప్రభుత్వ భూమిని బోర్డు పెట్టడంపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. హైడ్రా అధికారులకు అనుకూలంగా ధన్య వాదాలు తెలుపుతూ స్లొగన్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లా డుతూ ఇప్పటికైనా పార్కు స్థలాన్ని అభివృద్ధి చేయడానికి మున్సిపల్ కమిషనర్ నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేసి ప్రజా వినియోగం లోకి తేవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, అరుణ్ రావు, చంద్రశేఖర్, కామేశ్వర్ రావు, మురళీధర్ రావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పెనువిపత్తును మిగిల్చిన మొంథా తుపాను

- రాష్ట్రానికి తీవ్రమైన నష్టం జరిగింది
- ఆస్తి నష్టం చాలా వరకు తగ్గేలా చర్యలు తీసుకున్నాం
- పలు జిల్లాల్లో వరి, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి
- నష్టపోయిన రైతులను, కౌలు రైతులను ఆదుకుంటాం
- సత్వర నివేదికలు సిద్ధం చేసి కేంద్రానికి పంపిస్తాం
- పునరావాస కేంద్రంలో ప్రజలను పరామర్శించిన చంద్రబాబు
- ఏరియల్ సర్వే ద్వారా పరస్థితిని సమీక్షించిన సిఎం

**కొనసీమ,అక్టోబర్29 (అక్షరగళం):** మొంథా తుపాను పెనువిపత్తని.. రాష్ట్రానికి తీవ్రమైన నష్టం జరిగిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో బుధవారం ఆయన ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం రోడ్డుమార్గంలో వెళ్లి అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవులో పునరావాస కేంద్రాన్ని పరిశీలించి, తుపాను బాధితులను పరామర్శించారు.





బాధితులకు నిత్యావసరాలు, పరిహారం అందించారు. ఈ సందర్భంగా సీఎం మీడియాతో మాట్లాడుతూ..మొంథా తుపానుపై ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకున్నాం. గతంలో తుపానుల సమయంలో పనిచేసిన అనుభవం నాకు ఉంది. ముందు జాగ్రత్తలు తీసుకుని ప్రాణనష్టం లేకుండా చూశాం. ఆస్తి నష్టం కూడా చాలా వరకు తగ్గేలా చర్యలు తీసుకున్నాం. పలు జిల్లాల్లో వరి, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో భారీ వర్షం నమోదైంది. ఆస్తి నష్టంపై నివేదిక వచ్చాక చర్యలు తీసుకుంటాం. కౌలు రైతులకు పరిహారం అందిస్తాం. మత్స్యకారులు, చేనేత కార్మికులకు అదనంగా 50 కిలోల చొప్పున బియ్యం ఇస్తున్నాం అని సీఎం తెలిపారు. మొంథా తుఫాను ప్రభావం వల్ల ఏపీలో పలు జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి. తుఫాను కారణంగా చేతికి అందివచ్చిన పంట పాడైపోయిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో మొంథా తుఫాను వల్ల జరిగిన ప్రాథమిక నష్టాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో అధికారులు రంగంలోకి దిగారు. ఈ సందర్భంగా మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన రైతులని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే రెండు రోజుల్లో అధికారులు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సీఎం ఆదేశాలతో శరవేగంగా అధికారులు పంట నష్టంపై వివరాలు తెలుసుకుంటున్నారు. అయితే, ప్రాథమిక అంచనాలు వచ్చాక కేంద్ర ప్రభుత్వానికి నివేదించనుంది ఏపీ ప్రభుత్వం. 249 మండలాలు, 48 మున్సిపాలిటీల్లో 18 లక్షల మందిపై తుఫాను ప్రభావం ఉందని అధికారులు గుర్తించారు. మొంథా తుఫానుతో ఏపీలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారని అధికారులు తెలిపారు.



మొంథా తుఫానుతో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో పంట నష్టంపై అధికారులు ప్రాథమిక అంచనా వేస్తున్నారు. జిల్లాలో పంటలు భారీగా దెబ్బతిన్నాయని చెప్పుకొచ్చారు. 10 వేల హెక్టార్లలో వరిపంట దెబ్బతిన్నట్లు అంచనా వేశారు. 5 వేల హెక్టార్లలో ఉద్యానవన పంటలకు నష్టం కలిగినట్లు అధికారులు గుర్తించారు. అలాగే, రెండు వేల ఎకరాల్లో రొయ్యల చెరువులు నీట మునిగాయని అధికారులు తెలిపారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు బాధితుల కోసం ప్రోటోకాల్‌ను పక్కనపెట్టారు. సీఎం కాన్వాయ్ వెహికల్‌లో కాకుండా ఇన్నోవా కారులోనే బాధితుల వద్దకు వెళ్లారు. సాధారణ వాహనంలోనే బాధితుల దగ్గరకు వెళ్లారు. అల్లవరం మండలంలోని ఓడరేవుల సమీపంలో ఉన్న పునరావాస శిబిరాన్ని ముఖ్యమంత్రి సందర్శించారు. పునరావాస బాధితులకు 25 కేజీల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. దాదాపు అరగంట సేపు పునరావాస శిబిరంలోనే గడిపారు. పునరావాస శిబిరంలో వసతుల కల్పనపై బాధితులను అడిగి తెలుసుకున్నారు. అరగట్ల పాలెం, బెండమూరు లంక గ్రామాల్లో నీట మునిగిన పొలాలను సీఎం చంద్రబాబు పరిశీలించారు. రైతులను కలిసి మాట్లాడి పంట నష్టం వివరాలను తెలుసుకున్నారు. డ్రైనేజీ, గుర్రపు డెక్క సమస్య ఉందని, వాటిని క్లియర్ చేయాలని రైతులు ముఖ్యమంత్రిని కోరారు. రైతులు చెప్పిన విధంగా డ్రైన్లను క్లియర్ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

**జలమయమైన ఒంటోలు పట్టణం**

తీరం దాటిన మొంథా తుపాను క్రమంగా బలహీనపడుతోంది. తుపాను ప్రభావంతో ప్రకాశం జిల్లాలోని ఒంగోలు పట్టణంలో భారీ వర్షం కురిసింది. రోడ్లన్నీ చెరువులను తలపించేలా మారాయి. కురిసిన వర్షాలకు ఒంగోలు నగరం పూర్తిగా జలదిగ్బంధంలోకి వెళ్లిపోయింది. జనజీవనం పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. రాకపోకలు నిలిచిపోయాయి. ఒంగోలు కార్పొరేషన్ పరిధిలోని ప్రాంతాలన్నీ పూర్తిగా నీటమునిగాయి.


**రైల్వే స్టేషన్లలో హెల్ప్ డెస్కులు**

తీరం దాటిన మొంథా తుఫాన్ ఎఫెక్ట్‌తో తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.. తీర ప్రాంతాల జిల్లాలో విధ్వంసం సృష్టించిన మొంథా.. మిగతా జిల్లాల్లోనూ తీవ్ర పంట నష్టాన్ని మిగిల్చింది.. ఇక, తుఫాన్ ప్రభావంతో.. ఈస్ట్ కోస్ట్, సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో పెద్ద సంఖ్యలో రైళ్లను పూర్తిగా రద్దు చేయాల్సిన పరిస్థితి.. కొన్ని రైళ్లను దారి మళ్లించగా.. కోస్తా ప్రాంతాలు.. విజయవాడ మీదుగా నడవాల్సిన చాలా రైళ్లను రద్దు చేశారు.. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని ప్రధాని రైల్వే స్టేషన్లలో హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేసింది రైల్వే శాఖ..

# సంపాదకీయం..

## ఓటర్ల జాబితా సవరణలు అవసరమే!

ఓటరు నమోదు ప్రక్రియలో లోపాలను సరిచేయడంలో కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికీ పక్కా ప్రణాళిక లు చేపట్టడం లేదు. ఆధార్ తరహాలో పర్మినెంట్ నంబర్ వచ్చేలా, మార్పులు చేర్పులు చేసుకునేలా వ్యవస్థను పటిష్టం చేయడం లేదు. సాంకేతికంగా ఇంతగా అభివృద్ధి చెందిన దశలో ఇసి సాంకేతికతను అందిపుచ్చుకోవడం లేదు. బీహార్‌ల చేపట్టిన ఓటర్ల సవరణ సర్ తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. అయితే అందులో విపక్ష కాంగ్రెస్ పార్టీ కుట్రకోణం కూడా ఉంది. ఓట్లను తొలగిస్తే ప్రజలు తిరుగుబాటు చేయాలి. తమ ఓట్లు గల్లంతు అయ్యాయని చెప్పాలి. కానీ ఎక్కడా ఇలాంటి ఆరోపణలు రాలేదు. ఒకవేళ ఒకటిరెండుచోట్ల వచ్చినా, స్థానిక అధికారులను కలిసి వారు తమ ఓటును పునరుద్దరించుకున్నారు. పెద్ద మొత్తంలో ఓట్లు గల్లంతు అయినట్లుగా ..ఓట్ చోరీ గురించి ఆరోపణలు చేసి, అభాసుపాలయిన రాహుల్ గాంధీ ఎక్కడా ఓట్ల గల్లంతుపై ఒక్కటంటే ఒక్క అఫిడవిట్ దాఖలు చేయలేకపోయారు. సుప్రీం కూడా ఇదే సూచించింది. ఓట్లు గల్లంతయిన వివరాలను సమర్పించాలని కోరితే రాహుల్ ఇప్పటికీ ముందుకు రాలేకపోయారు. అంటే ఇందులో ప్రచారయావ తప్ప నిజాలు లేవని తెలుస్తోంది. ఈ క్రమంలో దేశంలోని మరికొన్ని రాష్ట్రాల్లో సర్ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టనున్నట్లు భారత ఎన్నికల సంఘం ప్రకటించింది. దేశంలో చనిపోయిన వారి ఓట్లతో పాటు అక్రమంగా చొరబాటు ద్వారా వచ్చిన వారి ఓట్లను గుర్తించి తొలగిచాల్సిందే. ఇందులో ఎలాంటి రాజీపడాల్సిన అవసరం లేదు. మన ఓటర్ల జాబితాలో దేశ విద్రోహశక్తులు చేరి, మన ప్రజాస్వామ్యాన్ని




పరిహాసం చేసే చర్యలు వ్యతిరేకించాల్సిందే. రోహింగ్యాలు. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వచ్చి తిష్టవేసిన వారి ఓట్లను నిర్దాక్షిణ్యంగా తొలగించాల్సిందే. ఎన్నికల పక్రియకు రెండు నెలల ముందు బీహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్‌పై విమర్శలు వెల్లువెత్తడంతో అత్యున్నత న్యాయస్థానంలో పలు కేసులు దాఖలయ్యాయి. విచారణ చేపట్టారు. ఓట్ల తొలగింపు ఆధారాలు చూపుతూ అఫిడవిట్ దాఖలు చేయాలని విపక్షనేత రాహుల్‌కు సుప్రీం సూచించింది. అయితే దీనిపై ఆయన ఒక్క అఫిడవిట్ కూడా దాఖలు చేయలేదు. ప్రస్తుత దశలో వివిధ రాష్ట్రాల్లో 51 కోట్ల మందిపైగా ఓటర్ల వివరాలు నిగ్గుతేల్చే ఎస్ఐఆర్‌ను చేపట్టడం ప్రజాస్వామ్యం పట్ల నిబద్ధతను చాటుకోవడంగానే చూడాలి. ఈ వ్యవహారంలో రాజకీయ పార్టీలు తప్పుదోవ పట్టించే ప్రకటనలు మానాలి. స్థానిక సంస్థలకు, రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో ఎస్ఐఆర్ చేపట్టవద్దని కేరళ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించడం రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నదే. ఇది ఓ రకంగా ఓఎన్నికల సంఘం విధుల్లో తలదూర్చడమే అవుతుంది. ఎవరు ఓటరో కాదో తేల్చుకునే బాధ్యత ఎన్నికల సంఘానిదే. ప్రసాజ్వామ్య వ్యవస్థలో ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు సరిచేయడం అత్యవసరం. ప్రజలు తమ ఉపాధి, విద్య, ఉద్యోగం తదితర అవసరాల కోసం అనేక ప్రాంతాలకు వెళుతుంటారు. కొంతమంది చనిపోవడం, 18 ఏళ్లు నిండినవారు కొత్తగా నమోదు కావడం కూడా జరుగుతుంది. ఈ క్రమంలో ఓటర్ల జాబితా ఆధునీకరణ పక్రియ అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంగా, రాజకీయ పక్షపాత రహితంగా, అనుమానాలకు తావివ్వని విధంగా చేపట్టాల్సిందే. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాతమైన ఎన్నికలు భారత రాజ్యాంగ మౌలిక వ్యవస్థకు మూలస్తంభం లాంటిది. వాటిని నిర్వహించే ఎన్నికల కమిషన్ ఈ వ్యవస్థను బలోపేతం చేస్తూ పోవాల్సిందే. అయితే శేషన్ లాంటి వారు ఎన్నికల కమిషనర్‌గా ఉన్న సమయంలో పారదర్శక ఎన్నికలకు అవకాశం ఏర్పడింది. ఆ తరవాత ఎన్నికల కమిషనర్లుగా వచ్చిన వారెవ్వరూ శేషన్ అడుగుజాడల్లో నడవలేదు. ప్రధాని, ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన కమిటీ ఎన్నికల కమిషనర్ల నియామకాలను చేపట్టే విధానాన్ని మోడీ ప్రభుత్వం మార్పు చేసింది. సిజెఐని తొలగించి, ఆ స్థానంలో సీనియర్ కేబినెట్ మంత్రిని సభ్యుడిగా చేర్చింది. ఈ విధానం సరికాదని, ఎన్నికల కమిషనర్ల నియామకంలో అధికార పార్టీకి అనుచితమైన అధికారం ఉండకూడదని ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పును పక్కనపెడుతూ పార్లమెంటులో చట్టం చేసింది. బీహార్ ఎస్ఐఆర్ పక్రియపై సుప్రీంకోర్టు తుది తీర్పు ఇవ్వనే లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో తాజాగా దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ చేపట్టడం వల్ల కొందరికి అనుమానాలు రావచ్చు. కానీ ఓటర్ల జాబితాలను నవీకరించుకోవాలన్న సంకల్పాన్ని నిలదీయలేం. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల్లో ఏవైనా అభ్యంతరాలను పక్కన పెడితే నిలదీయాలి. అర్హులైన వారి ఓట్లు గల్లంతయితే అడగాలి. అంతేగానీ ప్రక్రియను చేపట్టడాన్ని నిలదీయడం లేదా బహిష్కరించడం ఫెడరలిజానికి గొడ్డలిపెట్టు. ప్రజాస్వామ్యానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదు. సర్ ప్రక్రియ సక్రమంగా సాగడానికి, పారదర్శకంగా జరగడానికి ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు తోడ్పాటును అందించాలి.

## వరి రైతులను నిండా ముంచేసిన తుఫాన్

మొంథా' తుఫాన్ వరి రైతులను నిండా ముంచేసింది. భారీ వర్షాలకు ఈదురుగాలు తోడవడంతో పంటనష్టం మరింత పెరిగింది. బాపట్ల, వేమూరు, రేపల్లె, తెనాలి ప్రాంతాలలో వేల ఎకరాలలో వరి నేలవాలిపోయింది. కంకుల దశకు వచ్చిన వరి పంట పూర్తిగా నేలకొరిగింది. వరుసగా వర్షం కురుస్తుంధంతో పంటపై రైతులు ఆశ వదిలేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కళ్ల ముందే పంట నాశనం అవుతుండడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం తమని ఆదుకోవాలని కోరుతున్నారు. తుఫాన్ ప్రభావంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని వరి పంటలకు అపార నష్టం వాటిల్లింది.



చేతికి అంది వచ్చిన సమయంలో వరి పంట నేలకొరిగింది. ఆరుగాలం కష్టించి పండించిన వరి పంటలు నేలపాలు కావడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఎకరానికి 30 వేల నుండి 40 వేల రూపాయల వరకు నష్టం వాటినట్టు వాపోతున్నారు. ఎకరానికి 40 బస్తాలు వచ్చే దిగుబడి ఇప్పుడు 10 నుండి 20 బస్తాలు మాత్రమే వచ్చే పరిస్థితి నెలకొందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

ఎన్టీఆర్ జిల్లాలో మంథా తుఫాను ప్రభావంతో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయి. నదీ పరీవాహక ప్రాంతాలలో పూర్తి జాగ్రత్తలు తీసుకుంటున్నాం అని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ అన్నారు. పునరావాస కేంద్రాలు, కొండచరియలు విరిగిపడే ప్రాంతాలలో జాగ్రత్తలు తీసుకుంటున్నా మన్నారు. పంట నష్టాన్ని అంచనా వేసేందుకు డ్రోన్లను వినియోగి స్తున్నామని, బుడమేరు ప్రస్తుతం కంట్రోల్లో ఉందని జిల్లా కలెక్టర్ లక్ష్మీ చెప్పారు. 'మొంథా' తుఫాన్ వరి రైతులను నిండా ముంచేసింది. ఆరుగాలం కష్టించి పండించిన వరి పంటలు నేలపాలు కావడంతో గుంటూరు జల్లా రైతులు గగ్గోలు పెడుతున్నారు. భారీ వర్షాలకు ఈదురుగాలు తోడవ డంతో పంటనష్టం మరింత పెరిగింది. బాపట్ల, వేమూరు, రేపల్లె, తెనాలి ప్రాంతాలలో వేల ఎకరాలలో వరి నేలవాలిపోయింది. కంకుల దశకు వచ్చిన వరి పంట పూర్తిగా నేల కొరిగింది. ప్రభుత్వం తమని ఆదుకోవాలని కోరుతున్నారు.

# తీరప్రాంతాల్లో విపరీతమైన ఈదురుగాలులు

మొంథా తుఫాన్ ప్రభావంతో విశాఖ తీరం వెంబడి ఈదురు గాలులు బలంగా వీస్తున్నాయి. గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచాయి. తుఫాన్ ప్రభావంతో విశాఖలో వర్షం మొదలైంది. మొంథా తుఫాను బలహీనపడి.. తీవ్ర అల్పపీడనంగా మారింది. రానున్న 24 గంటలు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. తుఫాను ప్రభావం పూర్తిగా తొలిగేవరకు నగరవాసులు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరికలు జారీ చేశారు.మొంథా తుఫాను ప్రభావంతో అనకాపల్లి జిల్లాలో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు అనకాపల్లిలో శారదా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. జిల్లాకు భారీ వర్షాలు పడే సూచనలు చేయడంతో అనకాపల్లి నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లే 62 బస్సు సర్వీసులను ఆర్టీసీ అధికారులు రద్దు చేశారు. తుఫాన్ కారణంగా నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలోని శివపురం, లింగాపురం మధ్య రాకపోకలు బంద్ అయ్యాయి. మొంథా తుఫాను ప్రభావంతో ఒంగోలు నగరంలో వెంకటేశ్వర కాలనీ ప్రాంతం నీట మునిగింది. కాలనీలోకి వెళ్లే రహదారులు మొత్తం జల మయం అయ్యాయి. తుఫాన్ ప్రభావం, పంట నష్టంపై ప్రభుత్వం దృష్టి పెడుతోంది. అధికారులు తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పునరావాసం, ఆహారం, మందులు సరఫరా చేస్తున్నారు. విద్యుత్ పునరుద్ధరణ, చెట్లు తొలగింపు పై త్వరితగతిన చర్యలు తీసుకుంటోంది ప్రభుత్వం. భారీ వర్షాలు కొన్ని జిల్లాల్లో కురుస్తుండడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు. తుఫాన్ తీవ్రత, తాజా పరిస్థితులపై సీఎం చంద్రబాబు ప్రజలను ఉద్దేశించి మాట్లాడే అవకాశం ఉంది. మొంథా తుఫాను నేపథ్యంలో అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో సోమవారం రాత్రి నుండి బుధవారం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది.మంగళవారం రాత్రి నుండి వర్షానికి తోడు బలమైన ఈదురు గాలులు వేయడంతో మండలంలో లబ్బర్తి, దూసరపాము, కింద్రరోడ్ వయ్యాడు తదితర ప్రాంతాల్లో వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేల కోరడంతో మండలంలో విద్యుత్తుకు 12గంటలుగా అంతరాయం ఏర్పడింది. రహదారికి అడ్డంగా కూలిన వృక్షాలను యుద్ధ ప్రాతిపతికన తొలగించాలనిస్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్,





తహశీల్దార్ అల్లు సత్యనారాయణ, ఎంపీడీవో లోకుల యాదగిరిశ్వరరావు, రాజవొమ్మంగి సీఐ గౌరీశంకర్,ఎస్సై శివకుమార్ ఆదేశించారు. మండలంలోని వనకరాయి గ్రామంలో పెద్ద చింతచెట్టు మేకలు కళ్ళంపై కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఒక మేక మృతిచెందగా మిగతా ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ తెలిపారు. రాజవొమ్మంగి నుండి అడ్డతీగల వెళ్లే రహదారిలో కరెంట్ స్తంభాలపై చెట్లు కూడడంతో విద్యుత్ స్తంభాలను విద్యుత్ శాఖ అధికారులు తిరిగి కొత్తవి ఏర్పాటు చేసే పనిలో నిమగమయ్యారు. భారీ వర్షాలకు ఒట్టిగడ్డ, గింజర్తి, నెల్లిమెట్ల, మాతంగి లబ్బుత్తి అనంతగిరి వాగులు పొంగి ప్రవహించడంతో అటుగా వెళ్లే రాకపోకలు నిలిచిపోయాయి. పూర్తిగా వరదలు తగ్గేవరకు ప్రజలు రాకపోకలు సాగించరాదని అధికారులు ప్రజలను కోరారు.మండలంలోని ప్రత్తి,వరి,పొగాకు పంటలు ఈదురు గాలులకు పలుచోట్ల నేలకోరిగాయి. ఈ నేపథ్యంలో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని పలు వాగులను అధికారులు పర్యవేక్షించి వాగులు ఎట్టి పరిస్థితుల్లోనూ దాటకూడదని సూచించారు. వాగుల వద్ద అధికారులు పహార కాశారు. రానున్న రెండు రోజులు తుఫాను ప్రభావంతో వర్షాలు ఎక్కువగా కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావద్దని,ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, వద్దులు చిన్నపిల్లలు గర్భిణీలు బాలింతలు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు, ప్రజలు రైతులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో నిత్యావసరాల పంపిణీ

తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు నిత్యావసర సరకులు అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.



కలెక్టర్లు, అధికారులు, మంత్రులతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. తుపాను నష్టం అంచనాలను త్వరితగతిన సిద్ధం చేయాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన చర్యలపై అధికారులు, మంత్రులకు సూచనలు చేశారు. సమర్థంగా వ్యవహరించి నష్ట నివారణ చర్యలు చేపట్టాం. సీఎం నుంచి సచివాలయం సిబ్బంది వరకు అందరం టీమ్‌గా పనిచేశాం. కష్టకాలంలో బాధితుల కోసం పనిచేసిన ప్రతిఒక్కరికీ అభినందనలు. మరో రెండు రోజులు ఇలానే పనిచేస్తే.. మరింత ఊరట ఇవ్వగలం. మంత్రులు, అధికారులు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలన్నారు. ప్రభుత్వం ఏం చేసిందో చెబుతూ సమస్యలు ఉంటే అడిగి తెలుసుకోవాలి. వివిధ విభాగాల్లో నష్టం అంచనా వేసి కేంద్రానికి నివేదిక అందించాలి. తుపానును నివారించలేం.. ముందు జాగ్రత్తలతో చాలా వరకు నష్టాన్ని నివారించగలిగాం. కలెక్టర్లు, అధికారులు రియల్ టైమ్ సమాచారం తెప్పించుకున్నారు. ఎస్డీఆర్ఎఫ్, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది బాగా పనిచేశారు. చెట్లు కూలినా, విద్యుత్ తీగలు తెగిపడినా యుద్ధ ప్రాతిపదికన తొలగించారు. మున్సిపాలిటీల్లో డ్రెయిన్ల శుభ్రం వల్ల ముంపుబారిన పడకుండా చేశాం. దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణకు 10 వేల మందిని అందుబాటులో ఉంచాం. ఇవాళ మధ్యాహ్నానికి సాధారణ స్థితి ఏర్పడుతుంది. తుపాను కారణంగా ఇద్దరు చనిపోయారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అందుబాటులో ఉంటే ప్రభుత్వంపై నమ్మకం కలుగుతుంది. మన చర్యలతో ప్రభుత్వంపై ప్రజలకు భరోసా పెరిగిందని చంద్రబాబు తెలిపారు. ఇకపోతే మొంథా తుఫాన్ కారణంగా ఇళ్లు విడిచి పునరావాస కేంద్రాలకు చేరిన కుటుంబాలకు రూ.3 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎం చంద్రబాబు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మొంథా సైక్లోన్ స్పెషల్ స్కేల్ ఆఫ్ అసిస్టెన్స్‌గా ప్రభుత్వం ఈ ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది. ఈ మేరకు స్పెషల్ సీఎస్ సాయి ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# అమెరికా ఆంక్షలకు పుతిన్ దిగివచ్చేనా?

శత్రువును జయించాలంటే కేవలం భుజబలం మాత్రమే ఉంటే చాలదు. పరిస్థితులను బట్టి సామ దాన భేద దండోపాయాలను ప్రయోగిస్తేనే ఫలితం సానుకూలమవుతుంది. ఆవేశమే తప్ప ఆలోచన అంతగా లేని అగ్ర రాజ్యాధినేత ట్రంప్ మహాశయుడికి ఈ విషయం గ్రహించడానికి పది నెలల సమయం పట్టిందంటే ఆశ్చర్యం




ఏముంది? రష్యా ఉక్రెయిన్ యుద్ధాన్ని నిలువరించడం తనకు చిటికెలో పని అంటూ ఆయన ఎన్నికల ప్రచారంలో ఊదరగొట్టారు. తాను అధికారంలోకి వస్తే ఇరవై నాలుగు గంటల్లో యుద్ధాన్ని ఆపేస్తానంటూ ప్రతినలు పలికారు. కానీ, రాజకీయాల్లో రష్యా అధినేత పుతిన్ తనకంటే నాలుగు ఆకులు ఎక్కువే చదివారన్న వాస్తవం గ్రహించడానికి ఆయనకు ఇంతకాలం పట్టింది. ఉక్రెయిన్ యుద్ధ విరమణ దిశగా ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలకు పుతిన్ పురిట్లోనే సంధి కొడుతున్నారు. అలస్కాలో గత ఆగస్టు నెలలో పుతిన్ తో జరిగిన ముఖాముఖీ భేటీలో ఫలితమేమీ తేలకపోవడంతో ట్రంప్ అహం దెబ్బతింది. యుద్ధాన్ని ఆపాలంటే ఉక్రెయిన్ లో కొన్ని భూభాగాలను తమకు దఖలు పరచాల్సిందేనంటూ మొండికేస్తున్న పుతిన్ ను దారికి తెచ్చేందుకు తాజాగా ఆయన రష్యా చమురు కంపెనీలపై ఆంక్షల కొరడా ఝళిపించారు.

ఈ పరిణామం పుతిన్ ను ఒక కుదుపు కుదిపిందనే చెప్పాలి. రష్యాలోని అతి పెద్ద చమురు కంపెనీలు రాస్ నెఫ్ట్, లుకాయిల్‌పై అమెరికా, ఐరోపా కూటమి విధించిన ఆంక్షల ప్రభావం రష్యా తోపాటు భారత్, చైనాలపై ఎక్కువగా పడింది. ఆ రెండు కంపెనీలకూ అనుబంధంగా పనిచేస్తున్న పలు సంస్థలకూ ఆంక్షలు వర్తింపజేయడంతో రష్యా నుంచి చమురు ఎగుమతులు స్తంభించిపోయే పరిస్థితి నెలకొంది. తాజా ఆంక్షలతో 557 చమురు షాడో కంపెనీలపై నిషేధం పడినట్లయింది. అమెరికా, ఐరోపా దేశాలు తీసుకున్న నిర్ణయం కారణంగా ముడి చమురు ధరలకు రెక్కలు వచ్చాయి. చమురును రవాణాచేసే సూపర్ ట్యాంకర్ల చార్జీలు ఒక్క రోజే 16 శాతం పెరగడం ఇందుకు ఒక ఉదాహరణ. గత రెండేళ్లలో ఇలా చార్జీలు పెరగడం ఇదే మొదటిసారి. అమెరికా ఆంక్షలకు తలొగ్గేది లేదంటూ పుతిన్ బీరాలు పలుకుతున్నా చమురు కొనుగోళ్లు నిలిచిపోతే, ఇప్పటికే యుద్ధం కారణంగా అతలాకుతలమైన ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దడం అసాధ్యమన్న సంగతి ఆయనకు తెలియనిదేమీ కాదు.

తాజా ఆంక్షల వల్ల రష్యా తన సైనిక కార్యకలాపాలకు నిధులు సమకూర్చే సామర్థ్యం తగ్గుతుంది. దీంతోపాటు దాని చమురు ఆధారిత ఆర్థిక వ్యవస్థ బలహీనవడు తుందనేది నిర్వివాదాంశం. అయితే ఆంక్షలు ఎంతమేరకు కట్టుదిట్టంగా అమలవుతాయో వేచి చూద్దామనే ధోరణిలో ఆయన ఉన్నట్లు కనబడుతోంది. ఒకప్పుడు పుతిన్ ను టఫ్ గై, స్మార్ట్ గై అంటూ ఆకాశానికి ఎత్తేసిన ట్రంప్ కు పుతిన్ అసలు రూపం ఇప్పుడు బోధపడినట్లుంది. తాజాగా బుడాపెస్ట్ లో ఇరువురు అధినేతల మధ్య జరగవలసిన భేటీని పుతిన్ రద్దు చేసుకోగా, ఫలితం తేలని చర్చల వల్ల ప్రయోజనమే మిటంటూ ట్రంప్ పెదవి విరచడానికి కారణం అదే. భారత్ విషయానికొస్తే, ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచీ రష్యా చమురును చౌకగా కొనుగోలు చేస్తోంది. భారత ముడిచమురు అవసరాల్లో మూడో వంతు భాగం రష్యానుంచే దిగుమతి అవుతోంది.

ఈ ఏడాది ఇప్పటివరకూ సగటున రోజుకు 1.7 మిలియన్ బారెళ్ల చమురును భారత్ దిగుమతి చేసుకుంటే, ఇందులో 1.2 మిలియన్ బారెళ్ల చమురు తాజాగా నిషేధం వేటు పడిన రెండు సంస్థలనుంచే రావడం గమనార్హం. ఈ దిగుమతుల్లో అధిక వాటాను రిలయన్స్, నయారా ఎనర్జీ సంస్థలే కొనుగోలు చేస్తుండగా, స్వల్ప పరిమితిలో భారత ప్రభుత్వ రంగ సంస్థలు దిగుమతి చేసుకుంటున్నాయి. అంతర్జాతీయ ఇంధన ఏజెన్సీ లెక్కల ప్రకారం రష్యానుంచి భారత్ కు ప్రతి నెలా సుమారు ఏడు మిలియన్ బారెళ్ల చమురు దిగుమతి అవుతోంది. ప్రపంచ ముడి చమురు, రిఫైన్డ్ వినియోగంలో ఇది ఏడు శాతానికి సమానం. అమెరికా ఆంక్షల నేపథ్యంలో రష్యా నుంచి చమురు దిగుమతులను తగ్గించుకోక తప్పని పరిస్థితుల్లో భారత్ కు మళ్లీ పశ్చిమాసియాయే దిక్కయ్యేటట్లు కనిపిస్తోంది. అదే జరిగితే, ప్రస్తుతం భారత్ పై 50 శాతానికి పెంచిన సుంకాలను అమెరికా 15 శాతానికి తగ్గించే అవకాశం లేకపోలేదు.

# తుఫాన్‌లకు ముందే పేర్ల జాబితా సిద్ధం

### మొంథా పేరును సూచించిన థాయిలాండ్

మొంథా.. తుఫాను కారణంగా ఏపీ అతలాకుతలం అవుతోంది. ఇప్పటికే తీరం దాటిన తుఫాను క్రమంగా బలహీనపడుతోంది. తాజా తుఫానుకు థాయ్‌లాండ్ దేశం మొంథా అనే పేరును నిర్ణయించింది. మొంథా అంటే సుందరమైన లేదా సువాసనలు వెదజల్లే పువ్వు అని అర్థం. హిందూ మహాసముద్రం ఉత్తర భాగంలో జనించే తుఫాన్లకు



మొత్తం 13 దేశాలు పేర్లు పెడుతుంటాయి. ఇందుకోసం ముందస్తుగానే పేర్లతో కూడిన జాబితాను రెడీ చేశాయి. తుఫాన్లు, వాటి ప్రభావాలు, జరిగిన నష్టం తదితర విషయాలను పక్కాగా ముదింపు వేసి, సమాచారం సేకరించి పెట్టుకునేందుకు వీలుగా శాస్త్రవేత్తలు తుఫాన్లకు పేర్లు పెట్టే సంప్రదాయానికి తెరతీశారు. అయితే, తుఫాను తీవ్రతకు, దానికి పెట్టే పేరుకు ఎలాంటి సంబంధం ఉండదు. కేవలం వాటిని ఓ క్రమపద్ధతిలో గుర్తించి, అవసరమైన సమయాల్లో అలర్టులు జారీ చేసేందుకు వీలుగా పేర్లను కేటాయిస్తారు. తుఫాన్లకు పేర్లు నిర్ణయించే పక్రియను భారత వాతావరణ శాఖ పర్యవేక్షిస్తుంది. తుఫాన్లకు పెట్టాల్సిన పేర్లను ఆయా దేశాలు ముందుగానే నిర్ణయిస్తాయి. వీటితో కూడిన జాబితా ఎల్లప్పుడూ రెడీగానే ఉంటుంది. భారత్, పాకిస్థాన్, శ్రీలంక, థాయ్‌లాండ్.. ఇలా హిందూమహా సముద్ర ప్రాంతంలోని 13 దేశాలు ఈ పేర్లను నిర్ణయిస్తాయి. లిస్టులోని పేర్లను క్రమపద్ధతిలో తుఫాన్లకు కేటాయిస్తారు. బంగాళాఖాతం లేదా అరేబియా సముద్రంలో వాయుగుండం మొదలై గాలుల వేగం గంటకు 62 కిలోమీటర్లకు చేరినప్పుడు భారత వాతావరణ శాఖ.. జాబితాలోని తదుపరి పేరును ముందుగా అనుకున్న ప్రకారం కేటాయిస్తుంది. ఆ తరువాత వచ్చే తుఫానుకు లిస్టులోని తరువాతి పేరును ప్రకటిస్తారు. ఇక తుఫాన్ పేర్ల లిస్టు ప్రకారం, ఉత్తర హిందూ మహాసముద్ర ప్రాంతంలో (బంగాళాఖాతం, అరేబియా సముద్రం) భవిష్యత్తులో వచ్చే తుఫానుకు సెన్యార్ అని పేరు పెడతారు. ఈ పేరును యూఏఈ నిర్ణయించింది. ఒకసారి వాడిన పేరును మరోసారి వినియోగించరు. మొంథా తుఫాను బంగాళాఖాతంలో మొదలైంది. తొలుత అల్పపీడనంగా మొదలై, క్రమంగా బలం పుంజుకుని తీవ్ర తుఫానుగా మారింది. ఏపీ తీరంవైపు దూసుకొస్తుందని, 28న తీరాన్ని తాకుతుందని భారత వాతావరణ శాఖ ముందే ప్రకటించింది. ఈ మేరకు ఎప్పటికప్పుడు ప్రమాద తీవ్రతను బట్టి హెచ్చరికలను జారీ చేసింది.



# 38 ఏళ్ల వయసులో వరల్డ్ రికార్డ్

### వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్ర స్థానానికి రోహిత్

### ఐసీసీ వన్డే క్రికెట్ ర్యాంకింగ్స్ విడుదల

ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ తాజాగా వన్డే క్రికెట్ ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఇందులో భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ సంచలనం సృష్టించాడు. ఆస్ట్రేలియాలో వన్డే సిరీస్‌లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత అతను వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్ర స్థానానికి చేరుకున్నాడు. ఈ క్రమంలో అతడు టీమ్ఇండియా టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను వెనక్కి నెట్టి ఆ స్థానానికి చేరుకున్నాడు. ఇటీవలే ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో కేవలం 8 పరుగులతో బ్యాట్స్‌మెన్‌గా వెనుదిరిగాడు రోహిత్ శర్మ. అయితే రెండో, మూడో మ్యాచ్‌ల్లో అద్భుతంగా రాణించాడు. 2వ వన్డేలో రోహిత్ శర్మ 73 పరుగులు చేయగా.. ముచ్చటగా మూడో వన్డేలో సెంచరీ చేయడమే కాకుండా 121 రన్స్‌తో నాటౌట్‌గా నిలిచాడు. మొత్తం సిరీస్‌లో రోహిత్ శర్మ అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. అతను 3 మ్యాచ్‌ల్లో 202 పరుగులు చేశాడు. శుభ్‌మాన్ గిల్ గతంలో ఐసీసీ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్నాడు. అయితే, ఇప్పుడు అతను మూడో స్థానానికి పడిపోయాడు. గిల్ 745 రేటింగ్ పాయింట్లతో ఉన్నాడు. ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన ఇబ్రహీం జద్రాన్ 764 రేటింగ్ పాయింట్లతో రెండవ స్థానంలో ఉన్నాడు. ఆస్ట్రేలియా సిరీస్ తర్వాత, రోహిత్ శర్మ రెండు స్థానాలు ఎగబాకి 781 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఆస్ట్రేలియాతో జరిగిన మూడు వన్డేల సిరీస్ మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీకి అంతగా గుర్తుండిపోయేది కాదు. మూడో వన్డేలో అతను 74 పరుగులు చేసినప్పటికీ.. కోహ్లీ గతంలో వరుసగా రెండు వన్డేల్లో డకౌట్ అయ్యాడు. ఇది అతని ఐసీసీ ర్యాంకింగ్స్‌పై ప్రభావం చూపింది. కోహ్లీ ఒక స్థానం దిగజారి టాప్-5 కంటే ఇంక దిగిపోయాడు. కోహ్లీ ప్రస్తుతం 745 రేటింగ్ పాయింట్లతో ఆరో స్థానంలో ఉన్నాడు. రోహిత్, విరాట్ సుదీర్ఘ విరామం తర్వాత భారతదేశం తరపున ఆడుతున్నారు. ఇద్దరు అనుభవజ్ఞులు ఇప్పుడు దక్షిణాఫ్రికాతో జరిగే వన్డే సిరీస్‌లో ఆడుతున్నారు.



# వర్షం కారణంగా మొదటి టీ20 రద్దు

### సూర్యకుమార్, శుభ్‌మాన్ గిల్‌ల విధ్వంసం

కాన్‌బెర్రాలో వర్షం క్రికెట్ అభిమానుల ఆనందంపై నీళ్లు చల్లింది. భారత్-ఆస్ట్రేలియా మధ్య జరిగిన మొదటి టీ20 మ్యాచ్ రద్దు అయ్యేందుకు కారణమైంది. వర్షం కారణంగా, కేవలం 58 బంతులు మాత్రమే ఆడగలిగారు. ఈ సమయంలో, టీం ఇండియా ఒక వికెట్



నష్టానికి 97 పరుగులు చేసింది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ -శుభ్‌మాన్ గిల్ ఫోర్లు, సిక్సర్ల వర్షం కురిపించారు. కానీ 10వ ఓవర్‌లో, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం ప్రారంభమైంది. వర్షం ఆగిపోవడానికి గంటన్నర పాటు వేచి ఉన్న తర్వాత కూడా ఆగలేదు. చివరకు చూసిన నిర్వాహకులు మ్యాచ్ రద్దు చేసినట్టు ప్రకటించారు. ఇప్పటికే వర్షం పడుతుందని భావించారు. మ్యాచ్ సకాలంలో ప్రారంభమైనప్పటికీ, ఆరో ఓవర్‌లో వర్షం వచ్చి దాదాపు అరగంట పాటు ఆటను నిలిపివేసింది. ఆ తర్వాత మ్యాచ్‌ను ఒక్కొక్కరికి 18 ఓవర్లకు కుదించారు. వర్షం తర్వాత మ్యాచ్ తిరిగి ప్రారంభమైనప్పుడు, సూర్య, గిల్ దూకుడుగా బ్యాటింగ్ ప్రారంభించారు. ఇద్దరూ ఆస్ట్రేలియన్ బౌలర్లను పూర్తిగా దెబ్బతీశారు, కానీ అకస్మాత్తుగా, 10వ ఓవర్‌లో మళ్ళీ భారీ వర్షం మొదలైంది, మ్యాచ్ తిరిగి ప్రారంభం కాకుండా నిరోధించింది. వర్షం ప్రారంభమైనప్పుడు, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 24 బంతుల్లో 3 ఫోర్లు, రెండు సిక్సర్లతో 39 పరుగులు చేశాడు. శుభ్‌మాన్ గిల్ 20 బంతుల్లో 4 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 37 పరుగులు చేశాడు. భారత్ కేవలం 9.4 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 97 పరుగులు చేసింది.టాస్ గెలిచిన ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ మొదట బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. అయితే, భారత బ్యాట్స్ మెన్ తన నిర్ణయం తప్పని నిరూపించుకున్నాడు. అభిషేక్ శర్మ 14 బంతుల్లో 19 పరుగులు చేసి నాలుగు ఫోర్లు బాదాడు. నాథన్ అలెన్ అభిషేక్ ను అవుట్ చేశాడు. సూర్యకుమార్ యాదవ్ 24 బంతుల్లో 39 పరుగులు చేశాడు,ద

శుభ్‌మన్ గిల్ 20 బంతుల్లో అజేయంగా 37 పరుగులు చేశాడు. గిల్ నాలుగు ఫోర్లు, ఒక సిక్సర్ బాదగా, సూర్య మూడు ఫోర్లు, రెండు సిక్సర్లు బాదాడు. ఆస్ట్రేలియా తరఫున, జోష్ హాజిల్‌వుడ్ 3 ఓవర్లలో 24 పరుగులు ఇచ్చాడు. మాథ్యూ కున్హెమాన్ 2 ఓవర్లలో 22 పరుగులు, మార్కస్ స్టెయిన్స్ 1 ఓవర్లో 10 పరుగులు, నాథన్ ఎల్లిస్ 1.4 ఓవర్లలో 25 పరుగులు ఇచ్చాడు. జేవియర్ బార్లెట్ 2 ఓవర్లలో 16 పరుగులు ఇచ్చాడు. ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టీ20లో భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ రికార్డు నెలకొల్పాడు. ఈ విధ్వంసక బ్యాట్స్‌మన్ రెండు సిక్సర్లు కొట్టి, టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో 150 సిక్సర్లు కొట్టిన ప్రపంచంలో ఐదో ఆటగాడిగా నిలిచాడు. ఈ జాబితాలో రోహిత్ శర్మ అగ్రస్థానంలో ఉన్నాడు, అతను ఫార్మాట్ నుంచి రిటైర్ అయ్యే ముందు 159 మ్యాచ్‌ల్లో 205 సిక్సర్లు కొట్టాడు. ఈ మ్యాచ్‌లో మూడో స్థానంలో వచ్చిన సూర్యకుమార్ యాదవ్ తన దూకుడు విధానాన్ని కొనసాగించాడు. 10వ ఓవర్ మూడో బంతికి ఇన్నింగ్స్‌లో తన రెండో సిక్స్‌తో 150వ టీ20ఐ సిక్స్‌ను పూర్తి చేశాడు.

## తొలి 3 మ్యాచ్‌లకు నితీష్ దూరం

ఇండియాకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఆసియా కప్ 2025 ఫైనల్స్‌కు ముందు గాయపడిన హార్దిక్ పాండ్యా ఇప్పటికీ ఆసీస్ పర్యటనలకు అందుబాటులో లేదు. అతని స్థానంలో తెలుగు తేజం, యువ ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డిని జట్టులోకి తీసుకున్నారు. కానీ గాయం కారణంగా నితీష్ రెడ్డి తొలి మూడు టీ20 మ్యాచ్‌లకు దూరం కానున్నాడు. సిరీస్ ప్రారంభానికి ముందు భారత్‌కు ఇది మైనస్ పాయింట్ కానుంది. నితీష్ అందుబాటులో ఉంటే అటు బ్యాట్, ఇటు బంతితో జట్టుకు సేవలు అందించేవాడు. బీసీసీఐ ఒక ట్వీట్ చేసింది. "ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి మొదటి 3 టీ20లకు దూరం కానున్నాడు. అడిలైడ్‌లో జరిగిన రెండో వన్డేలో ఎడమ క్వాడ్రిస్ప్స్ గాయం నుంచి కోలుకుంటున్న నితీష్ రెడ్డి మెడకు సంబంధించిన సమస్యతో బాధపడుతున్నాడు. వైద్య బృందం నితీష్ ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తోంది. నితీష్ త్వరలోనే మ్యాచ్ లకు అందుబాటులోకి వస్తాడని" పేర్కొంది. భారత్ తప్పక గెలవాల్సిన రెండో వన్డేలో రెడ్డి 10 బంతుల్లో 8 పరుగులు మాత్రమే చేసి, 3 ఓవర్ల పాటు బౌలింగ్ చేసి 24 పరుగులు ఇచ్చాడు, అతని ఎకానమీ రేట్ 8.00గా ఉంది. అర్ష్‌దీప్ సింగ్ విషయానికొస్తే, అతని గురించి BCCI ఎలాంటి అధికారిక అప్‌డేట్ ఇవ్వలేదు. ఎడమచేతి వాటం పేసర్ స్వల్ప ఫిట్‌నెస్ సమస్యతో బాధ పడుతున్నట్లు సమాచారం. అడిలైడ్‌లో జరిగిన మ్యాచ్‌లో అతను కొంచెం ఇబ్బంది పడ్డాడు. మెడికల్ స్టాఫ్ వచ్చి గ్రౌండ్ లోకి వచ్చి చెక్ చేసి వెళ్లడం తెలిసిందే..



టీ20 వరల్డ్ కప్ కోసం ఆస్ట్రేలియా జట్టు సన్నద్ధమవుతోంది. టీ20 ఫార్మాట్లో నెంబర్ 1 జట్టు అయిన ఇండియాతో తలపడుతున్నాం. అందుకే ఈ సిరీస్ లో గట్టి పోటీ తప్పదు. టాస్ గెలిస్తే కచ్చితంగా ఫస్ట్ బౌలింగ్ చేయాలనుకున్నాం అని ఆసీస్ తాత్కాలిక కెప్టెన్ మిచెల్ మార్ష్ తెలిపాడు.

**ఆస్ట్రేలియా):** మిచెల్ మార్ష్ (సి), ట్రావిస్ హెడ్, మాథ్యూ షార్ట్, మాట్ రెన్షా, అలెక్స్ కారీ , కూపర్ కానోలీ, మిచెల్ ఓవెన్, నాథన్ ఎల్లిస్, మిచెల్ స్టార్క్, ఆడమ్ జంపా, జోష్ హేజిల్‌వుడ్

**భారత్:** రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ (సి), విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, అక్షర్ పటేల్, కెఎల్ రాహుల్ , వాషింగ్టన్ సుందర్, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ.

## నన్ను విలన్‌గా మార్చేశారు

### భారత స్టార్ బౌలర్ మహమ్మద్ షమీ

భారత స్టార్ బౌలర్ మహమ్మద్ షమీ టీమిండియాకు దూరంగా ఉన్నప్పటికీ.. రంజీ ట్రోఫీలో సంచలనం సృష్టిస్తున్నాడు. రంజీ ట్రోఫీలో అద్భుతంగా రాణించి తాను రీఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు నిరూపించుకుంటున్నాడు. రంజీ ట్రోఫీలో రెండు మ్యాచ్‌లలో 15 వికెట్లు తీసి తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకోవడమే కాకుండా సెలెక్టర్లకు గట్టి సమాధానమిచ్చాడు. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో గుజరాత్‌తో జరిగిన రెండో రౌండ్ మ్యాచ్‌లో మొత్తం 8 వికెట్లు పడగొట్టి బెంగాల్ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మ్యాచ్ అనంతరం టీమిండియాలో ఎంపిక కాకపోవడంపై జరుగుతున్న వివాదంపై షమీ కీలక ప్రకటన చేశాడు.మంగళవారం గుజరాత్‌పై రెండో ఇన్నింగ్స్‌లో షమీ 38 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టి, తన జట్టుకు 141 పరుగుల తేడాతో భారీ విజయాన్ని అందించాడు. మ్యాచ్ తర్వాత మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపిక కాకపోవడంపై చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ చేసిన వ్యాఖ్యల గురించి అడగ్గా, షమీ ఇలా అన్నాడు."నాకు తెలుసు, ఈ ప్రశ్న వస్తుందని. నేను ఎప్పుడూ ఏదో ఒక వివాదంలో ఉంటాను. మీరు నన్ను అప్పటికే విలన్‌గా మార్చేశారు. దీని గురించి నేను ఇంకేం చెప్పగలను? ఈ రోజుల్లో సోషల్ మీడియాలో ప్రతి చిన్న విషయాన్ని వక్రీకరించి చూపిస్తున్నారు. నా పని కేవలం బాగా ప్రదర్శన ఇవ్వడం, ఫిట్‌గా ఉండి భారత జట్టు కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండడం. నాకు అవకాశం దొరికినప్పుడల్లా నా అత్యుత్తమ ప్రదర్శన ఇస్తాను. మిగతాదంతా సెలెక్టర్లపై ఆధారపడి ఉంటుంది." అని పేర్కొన్నాడు. షమీ ఇంకా మాట్లాడుతూ.. "ఒక కష్టమైన దశ నుంచి బయటపడి బాగా రాణించడం చాలా సంతోషాన్నిస్తుంది. ప్రపంచ కప్ తర్వాత నా సమయం చాలా కష్టంగా, బాధాకరంగా ఉంది. కానీ ఆ తర్వాత నేను రంజీ ట్రోఫీ, వైట్-బాల్ క్రికెట్, ఐపీఎల్, దులీప్ ట్రోఫీ ఆడాను. ఇప్పుడు నా ఫామ్ మళ్లీ పూర్వ స్థితికి వచ్చింది. నాలో ఇంకా చాలా క్రికెట్ మిగిలి ఉందని నేను స్పష్టంగా అనుభూతి చెందుతున్నాను"



అని చెప్పాడు.షమీ అహ్మదాబాద్‌లో జరిగిన 2023 వన్డే ప్రపంచ కప్ ఫైనల్ తర్వాత ఏడాదికి పైగా టీమిండియాకు దూరంగా ఉన్నాడు. ఆ తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ కోసం జట్టులోకి తిరిగి వచ్చాడు. భారత జట్టు తరఫున చివరి మ్యాచ్ 2025 మార్చి 9న దుబాయ్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్. అప్పటి నుంచి మహమ్మద్ షమీ టీమిండియాలోకి తిరిగి రావడానికి ఎదురుచూస్తున్నాడు.షమీ చిన్ననాటి కోచ్ మొహమ్మద్ బద్రుద్దీన్ మంగళవారం మాట్లాడుతూ.. షమీ తన ఫామ్‌ను తిరిగి పొందాడని, పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడని అన్నారు. "అతని ఫామ్ తిరిగి వచ్చింది, అతను 100 శాతం ఫిట్‌గా ఉన్నప్పుడు మాత్రమే ఇలా జరుగుతుంది. షమీకి ఫామే ముఖ్యం. ఒకసారి అతనికి ఫామ్ దొరికితే, అతను వేరే బౌలర్‌గా మారిపోతాడు. ఈ రోజు నేను చూసింది పాత షమీని. నాకు ఎటువంటి లోపం కనిపించలేదు" అని కోచ్ వ్యాఖ్యానించాడు.

## విరాట్ కోహ్లీకి నం.1 ప్లేస్

### రోహిత్ శర్మకు సెకండ్ ప్లేస్ ఇస్తాను

### ఆసీస్ పేసర్ గ్లెన్ మెక్‌గ్రాత్ వెల్లడి

### టాప్-5 వన్డే బ్యాట్స్‌మెన్ జాబితా విడుదల

భారత జట్టు ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉంది. వన్డే సిరీస్ ఇప్పటికే ముగియగా టీ20 సిరీస్ ఈరోజు నుండి ప్రారంభం కానుంది. ఇటీవల మాజీ ఆసీస్ పేసర్ గ్లెన్ మెక్‌గ్రాత్ ఒక జాబితాను విడుదల చేశాడు. భారత జట్టు తరపున రాణించిన టాప్-5 వన్డే బ్యాట్స్‌మెన్‌ల జాబితాను ఆయన వెల్లడించారు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌కు ఇందులో చోటు లభించినప్పటికీ, ఆయన కంటే ముందు ప్రస్తుత తరం ఆటగాళ్లకు స్థానం కల్పించడం ఆశ్చర్యకరం. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, సచిన్, ఎంఎస్ ధోని, యువరాజ్ సింగ్‌లను టాప్-5 భారత వన్డే బ్యాట్స్‌మెన్‌లుగా మెక్‌గ్రాత్ పేర్కొన్నాడు. మాజీ ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ గ్లెన్ మెక్‌గ్రాత్ ఎప్పటివరకు ఉన్న టాప్-5 భారత వన్డే బ్యాట్స్‌మెన్‌ల జాబితాను విడుదల చేశాడు. ఇందులో అతను రోహిత్ శర్మను సచిన్ టెండూల్కర్ కంటే పై స్థానంలో ఉంచడం, మాజీ ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ వీరేంద్ర సెహ్వాగ్‌ను ఆశ్చర్యకరంగా విస్మరించడం చర్చనీయాంశమైంది. మెక్‌గ్రాత్ తన జాబితాలో విరాట్ కోహ్లీకి నం. 1 ప్లేస్ ఇచ్చాడు. ఆ తర్వాత రోహిత్, సచిన్, ఎంఎస్ ధోని, యువరాజ్ సింగ్‌లకు చోటు కల్పించాడు. "ఈ జాబితాలో నేను రోహిత్ శర్మకు సెకండ్ ప్లేస్ ఇస్తాను. వన్డే క్రికెట్‌లో అతని గణాంకాలు చాలా బాగున్నాయి. అతను ఇందులో మూడు డబుల్ సెంచరీలు చేశాడు. వన్డేల్లో 264 పరుగుల అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డు కూడా అతని పేరు మీద ఉంది. అతను ఇప్పటివరకు 276 మ్యాచ్‌లలో 11,000 కంటే ఎక్కువ పరుగులు చేశాడు. టెస్టులతో పోలిస్తే, అతను వన్డేల్లో మెరుగ్గా రాణించాడు. రోహిత్



ఒక క్లాస్ ప్లేయర్. అందుకే నేను అతనికి సెకండ్ ప్లేస్ ఇచ్చాను. ఈ జాబితాలో విరాట్ కోహ్లీ కాకుండా మరెవరికైనా ఫస్ట్ ప్లేస్ ఇవ్వడం చాలా కష్టం. అతని స్ట్రైక్ రేట్, యావరేజ్ అద్భుతం" అని మెక్‌గ్రాత్ విశ్లేషించాడు. "నా నం.2 రోహిత్ శర్మ. వన్డే క్రికెట్‌లో అతని గణాంకాలు, అతను ఆడిన తీరు అద్భుతం. మూడు డబుల్ సెంచరీలు, 264 పరుగుల అత్యధిక స్కోరు చాలు. తను ఎంత గొప్ప ప్లేయరో చెప్పడానికి. 276 మ్యాచ్‌లలో 11,000 కంటే ఎక్కువ పరుగులు. వన్డే స్పెషలిస్ట్ అని తన మీద ముద్రపడింది. టెస్ట్ క్రికెట్‌లో అతని గణాంకాలు మరింత మెరుగ్గా ఉండాల్సింది. ఎందుకంటే అతను ఒక క్లాస్ ప్లేయర్. నేను అతన్ని నం.2 లో ఉంచుతాను" అని అన్నారు. దాదాపు ఏడు నెలల తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగి వచ్చిన రోహిత్ శర్మ, ఆస్ట్రేలియాపై జరిగిన వన్డే సిరీస్‌లో ఆకట్టుకున్నాడు. అతను ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీ సాధించి, మ్యాన్ ఆఫ్ ది సిరీసుగా నిలిచాడు. ఈ క్రమంలో ఆస్ట్రేలియా గడ్డపై వన్డేల్లో 1000 పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా రికార్డు సృష్టించాడు.



# సినిమాల్లోకి స్టార్ వారసురాలు

## ఎంట్రీ ఇస్తున్న మహేశ్ బాబు మేనకోడలు జాన్వీ

సినిమాల్లోకి మరో స్టార్ వారసురాలు ఎంట్రీకి రంగం సిద్ధమైంది. సూపర్ స్టార్ కృష్ణ కుటుంబం నుంచి తొలిసారి హీరోయిన్ రంగ ప్రవేశం చేస్తుంది. సూపర్ స్టార్ మహేశ్ బాబు సోదరి , నిర్మాత మంజుల కూతురు జాన్వీ స్వరూప్ కథానాయికగా తెరపైకి రానున్నట్లు వార్తలు వైరల్ అవుతూ సినీ వర్గాల్లో పెద్ద చర్చగా మారింది. 2010లో సందీప్ కిషన్ హీరోగా మంజుల దర్వకత్వంలో వచ్చిన మనసుకు నచ్చింది సినిమాతో 10 ఏండ్ల వయసులోనే బాలనటిగా మంచి గుర్తింపు సంపాదించుకున్న జాన్వీ ఆపై తన కెరీర్‌పై దృష్టి పెట్టి ఉన్నత చదువులు పూర్తి చేసి డ్యాన్స్ ఇత్యాది అన్ని రంగాల్లో తర్ఫీదు తీసుకుని మల్టీ టాలెంటెడ్ అని అనిపించుకుంది. అయితే.. సినిమాలలో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లుగా తాజాగా చేసిన గ్లామర్ ఫొటో షూట్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. జాన్వీ గతంలో మనకు కనిపించిన దానికి విరుద్ధంగా పూర్తిగా ఔట్ అండ్ ఔట్ స్టైల్, లుక్ మార్చి సరికొత్తగా ట్రెండింగ్ వేర్‌లో వివిధ డ్రెస్సింగ్లతో దర్శణమిచ్చి కృష్ణ, మహేశ్ బాబు అభిమానులను, నెటిజన్లను ఒకింత ఆశ్యర్యానికి గురి చేసింది. మరోవైపు కృష్ణ కుమారుడు దివంగత రమేశ్ బాబు వారసులు జమకృష్ణ, సైతం హీరో హీరోయున్లుగా వేర్వేరు చిత్రాలతో ఎంట్రీ ఇస్తున్న సమాచారం తెలిసిందే. ఇది ఇలా ఉండగానే ఇప్పుడు జాన్వీ కూడా సిద్ధమవుతుండడంతో కృష్ణ, మహేశ్ అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.





# జాన్వీ, రామ్‌చరణ్‌పై శ్రీలంకలో పాట చిత్రీకరణ

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న ప్యాన్ ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'పై ప్రేక్షకుల్లో అంచనాలు పెంచుతున్నాయి. 'ఉప్పెన'తో సెన్సేషన్ సృష్టించిన బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే భారీ క్రేజ్ సంపాదించుకుంది. తాజా సమాచారం ప్రకారం, 'పెద్ది' టీమ్ ప్రస్తుతం శ్రీలంకలో కీలకమైన షెడ్యూల్‌లో బిజీగా ఉంది. అక్కడ రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటపై ఓ అందమైన పాటను చిత్రీకరిస్తున్నారు. ఈ పాటకు ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో, ఇది విజువల్‌గా, మ్యూజికల్‌గా గ్రాండ్ ట్రీట్‌గా మారబోతోందని ఫిల్మ్‌నగర్ టాక్. రామ్ చరణ్ కూడా ఇటీవల శ్రీలంక బయలు దేరినట్లు సమచారం. ఇంతలో, శ్రీలంక లొకేషన్స్ నుంచి కొన్ని ఆసక్తికరమైన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. డైరెక్టర్ బుచ్చిబాబు సానా, సినిమాటోగ్రాఫర్ రత్నవేలు కలిసి దిగిన ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఆ ఫోటోల్లో ఇద్దరూ ఒక పాత రైల్వే ట్రాక్ టన్నెల్ ముందు నిలబడి ఉన్నారు. ఈ లొకేషన్ చూసి ఫ్యాన్స్‌లో ఆసక్తికరమైన చర్చ మొదలైంది. ఇది కేవలం సాంగ్ కోసం మాత్రమేనా? లేక సినిమాలో కీలకమైన యాక్షన్ లేదా ఎమోషనల్ సీక్వెన్స్‌కు సంబంధించిందా? అని ముచ్చ టించుకుంటున్నారు. ఆ టన్నెల్ బ్యాక్‌డ్రాప్ సినిమాకు ప్రత్యేకమైన భావోద్వేగ టచ్ ఇస్తుందని అంచనా. రత్నవేలు వంటి టాప్ సినిమాటోగ్రాఫర్ ఈ ప్రాజెక్ట్‌లో ఉండటంతో, విజువల్స్ నెక్ట్స్ లెవల్‌లో ఉంటాయని ఫ్యాన్స్ నమ్మకం. బుచ్చిబాబు, రత్నవేలు ఇద్దరి కాంబినేషన్ పిక్స్ ఆ అంచనాలను మరింత పెంచాయి. మొత్తానికి, 'పెద్ది' టీమ్ శ్రీలంకలో ఫుల్ స్వింగ్‌లో షూటింగ్ జరుపుకుంటోంది. విలేజ్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో చరణ్‌ను మల్టిపుల్ లుక్స్‌లో చూడబోతున్నారని టాక్. 2026 మార్చి విడుదల లక్ష్యంగా సినిమా శరవేగంగా షూటింగ్ పూర్తి చేసుకుంటోంది.



# పెద్ది బుచ్చిబాబుకు గురువు సలహాలు

ఎంత పెద్ద సినిమా నిర్మించినా ప్రేక్షకులను అలరించాలన్నదే పట్టుదల. ఏ గురువు అయినా తన శిష్యుడు ఎదగాలనే చూస్తాడు. అలాంటి గురువుల్లో సుకుమార్ మొట్ట మొదట వరుసలో ఉంటాడు. ఇప్పటివరకు ఇండస్ట్రీలో సుకుమార్ శిష్యులే ఎక్కువమంది ఉన్నారు. సుకుమార్ సైతం వారంతా ఎదగాలని కోరుకుంటారు. ఇప్పుడు పెద్ది విషయంలో కూడా అదే చేస్తున్నాడు. డైరెక్టర్ సుకుమార్ వద్ద అసోసియేట్ గా పనిచేసిన బుచ్చి బాబు సానా ఉప్పెన సినిమాతో దర్శకునిగా పరిచయం అయ్యారు. ఆ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ తో కలసి సుకుమార్ రైటింగ్స్ కూడా తెరకెక్కించింది. ఆ చిత్రం ఘనవిజయం సాధించింది. ప్రస్తుతం అదే బుచ్చిబాబు సానా డైరెక్షన్ లోనే రామ్ చరణ్ హీరోగా పెద్ది తెరకెక్కుతోంది. ఈ సినిమాతోనూ సుకుమార్ కు సంబంధం ఉంది. మైత్రీ మూవీమేకర్స్ తో కలసి పెద్ది చిత్రాన్ని సుకుమార్ పంపిణీ చేయనున్నారు. ఈ నేపథ్యంలో పెద్ది కోసం సుక్కు ఎంతో శ్రద్ధ వహిస్తున్నారని సమాచారం. పెద్ది పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ను కూడా సుకుమార్ దగ్గరుండి చూసుకుంటూ ఉండడం విశేషంగా మారింది. సుకుమార్ తన శిష్యుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న పెద్ది సినిమాకు సూచనలు, సలహాలు ఇవ్వడంతో పాటు పోస్ట్ ప్రొడక్షన్ లోనూ పాలుపంచుకోవడం విశేషంగా మారింది. బుచ్చిబాబు తొలి సినిమా ఉప్పెన కు నిర్మాణ భాగస్వామిగానే ఉన్న సుకుమార్ ఈ సారి పెద్ది కి మేకింగ్ లోనూ చేయిపెట్టడానికి కారణం ఉంది. ఎందుకంటే ఈ సినిమాలో రామ్ చరణ్ హీరో... పైగా పెద్ది సినిమా వచ్చే యేడాది రామ్ చరణ్ బర్త్ డే కానుకగా మార్చి 27న రానుంది. చెర్రీ బర్త్ డేకు వస్తోన్న పెద్ది ఫ్యాన్స్ ను విశేషంగా ఆకట్టుకోవాలనే ఉద్దేశంతోనే సుకుమార్ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ లోనూ పాలుపంచుకుంటున్నారని యూనిట్ మాట. పెద్ది సినిమాకు ఎ.ఆర్.రహమాన్ సంగీతం సమకూరుస్తున్నారు. వృద్ధి సినిమాస్' బ్యానర్ పై 'పెద్ది' చిత్రాన్ని వెంకట సతీశ్ కిలారు, ఇషాన్ సక్సేనా నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ నాయికగా నటిస్తోన్న ఈ మూవీపై ఫ్యాన్స్ లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అందువల్ల డైరెక్టర్ గా బుచ్చిబాబు సానాకు పెద్ది మంచి పేరు తీసుకు రావాలనే సుకుమార్ ఆశించి మరీ ఈ సినిమా మేకింగ్ లో ఇన్వాల్వ్ అయినట్టు సమాచారం..



# మాస్ జాతరకు తిరుగులేదు

రవితేజ నటించిన మాస్ జాతర సినిమాలో నటుడు రాజేంద్ర ప్రసాద్ కీలక పాత్ర పోషించారు. అయితే ఆ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ కార్యక్రమంలో సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ తాజా వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. రవితేజ హీరోగా నటిస్తున్న 'మాస్ జాతర' సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఇటీవలి కాలంలో అన్ని మసాలాలు సరిగ్గా కలిసిన మాస్ సినిమా రాలేదు. ఆ లోటును తీర్చేది ఈ మాస్ జాతర అని విశ్వాసంగా తెలిపారు. అంతేకాకుండా, ప్రేక్షకులు థియేటర్‌లో ఈ సినిమాను చూస్తే ఖచ్చితంగా ఆనందంతో తేలిపోతారని అన్నారు. తన మాటలతో అందరినీ ఆశ్చర్యపరుస్తూ, ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోకపోతే నేను సినిమాల నుంచి తప్పుకుంటాను అని రాజేంద్ర ప్రసాద్ ఘాటుగా వ్యాఖ్యానించారు. తన కెరీర్‌లో ఎందరో తారలతో కలిసి పనిచేసినప్పటికీ, రవితేజతో ఇదే తన మొదటి కాంబినేషన్ అని చెప్పారు. రవితేజతో కలిసి పనిచేయడం ప్రత్యేక అనుభూతిగా ఉంది. మాస్ జాతర అనే అద్భుతమైన సినిమాను చేయడానికి ఇంత సమయం పట్టింది. దర్శకుడు భాను అద్భుతంగా తెరకెక్కించారు. నా పాత్ర గురించి ఇప్పుడే చెబితే థ్రిల్ పోతుంది, థియేటర్‌లో చూసి ఆనందించండని అన్నారు.

# మెగా 158లో నేను భాగం కావడం లేదు

## నటి మాళవికా మోహన్ ప్రకటన విడుదల

మెగాస్టార్ చిరంజీవి బాబీ కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. వాల్తేర్ వీరయ్య లాంటి సూపర్ హిట్ తర్వాత ఈ జోడి మళ్లీ కలిసి పనిచేయబోతుంది. మెగా 158 అంటూ రాబోతున్న ఈ ప్రాజెక్ట్ త్వరలోనే సెట్స్ మీదకి వెళ్లనుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా మాళవిక మోహనన్ నటించబోతున్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా ఈ వార్తలపై నటి స్పందిస్తూ.. అవన్నీ రూమర్స్ అంటూ తెలిపింది. ఈ మేరకు ఆమె సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. నేను 'మెగా 158' చిత్రంలో నటిస్తున్నానని ఆన్‌లైన్‌లో అనేక వార్తలు వస్తున్నాయి. అయితే నా కెరీర్‌లో ఏదో ఒక రోజు ఐకానిక్ చిరంజీవి సార్‌తో స్క్రీన్ పంచుకోవాలని నేను ఎంతగానో కోరుకుంటున్నాను. కానీ ప్రస్తుతం నేను ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడం లేదు. ఆ




వార్తలు అవాస్తవం అంటూ మళావిక రాసుకోచ్చింది. దీంతో చిరంజీవి సరసన మాళవిక నటించబోతున్నారనే ఊహాగానాలకు తెరపడింది. త్వరలోనే ఈ చిత్రంలో నటించబోయే కథానాయిక గురించి చిత్ర బృందం అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ప్రస్తుతం చిరంజీవి నాలుగు సినిమాలతో బిజీగా ఉన్నారు. అనిల్‌రావిపూడి దర్శకత్వంలో 'మన శంకరవరప్రసాద్ గారు' రూపొందుతోంది. వచ్చే ఏడాది సంక్రాంతికి ఇది విడుదల కానుంది. అలాగే వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ ఫిల్మ్ 'విశ్వంభర' రానుంది. వీటితో పాటు శ్రీకాంత్ ఓదెల, బాబీ దర్శకత్వంలో రెండు ప్రాజెక్టులు లైనప్‌లో ఉన్నాయి. ఇక మాళవిక 'ది రాజాసాబ్'తో పలకరిం చేందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రభాస్ హీరోగా రూపొందుతోన్న ఈ చిత్రం జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# పరేష్ రావెల్ ది తాజ్ స్టోరీపై కేసు దాఖలు

బాలీవుడ్ నటుడు పరేష్ రావల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న వివాదాస్పద చిత్రం 'ది తాజ్ స్టోరీ'. ఈ సినిమా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమా విడుదలని అడ్డుకోవాలంటూ ఢిల్లీ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ చిత్రం చారిత్రక వాస్తవాలను వక్రీకరించడమే కాకుండా, మత సామరస్యాన్ని దెబ్బతీస్తుందని పిటిషనర్ ఆరోపించారు. అడ్వకేట్ షకీల్ అబ్బాస్ ఈ పిటిషన్‌ను దాఖలు చేయగా.. ఇందులో ఆయన సెన్సార్ బోర్డు , కేంద్ర ప్రభుత్వం, చిత్ర నిర్మాత, దర్శకుడు, నటుడు పరేష్ రావల్‌ను ప్రతివాదులుగా చేర్చారు. ఈ చిత్రం తాజ్ మహల్ చారిత్రక వాస్తవాలను వక్రీకరించడమే కాకుండా, మత సామరస్యాన్ని దెబ్బతీస్తుందని తెలిపాడు. అలాగే ఒక ప్రత్యేక రాజకీయ సిద్ధాంతాన్ని ఈ చిత్రం ప్రోత్సహిస్తోందని పిటిషనర్ ఆరోపించారు. ఈ




సినిమా విడుదలైతే మత విద్వేషాలకు దారితీసే అవకాశం ఉందని ఇది దేశ లౌకిక స్ఫూర్తిని దెబ్బతీస్తుందని అబ్బాస్ ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఈ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు స్పందిస్తూ.. ఈ పిటిషన్‌ను తక్షణమే విచారించడానికి నిరాకరించింది. ఈ అంశాన్ని సాధారణ విచారణలో భాగంగా పరిశీలిస్తామని కోర్టు స్పష్టం చేసింది.



# ఆంధ్రా కింగ్ తాలూకా.. అనుకున్న సమయానికి విడుదల

ప్రస్తుతం ఏ సినిమా కూడా ముందు అనుకున్న విధంగా విడుదలకు నోచుకోవడం లేదు. డిసెంబర్ లో రావాల్సిన అడివి శేష్ 'డెకాయిట్'మూవీ ఏకంగా మూడు నెలలకు వాయిదా పడింది. అయితే చిత్రంగా కొన్ని సినిమాలు ఒకటి రెండు రోజుల ముందో, వారం ముందో వచ్చేస్తున్నాయి కూడా. అలా ఆ మధ్య 'లిటిల్ హార్ట్స్' మూవీ ఓ వారం ముందే వచ్చేసింది. మంచి విజయాన్ని అందుకుంది. అలానే ఇప్పుడు రామ్ పోతినేని నటిస్తున్న 'ఆంధ్ర కింగ్ తాలూకా' కూడా కాస్తంత ముందుగానే వస్తుందని తెలుస్తోంది. ఈ సినిమా మామూలుగా అయితే నవంబర్ 28న విడుదల కావాల్సి ఉంది. సహజంగా విడుదల తేదీకి ఒక రోజు ముందు యు.ఎస్.ఎ.లో ప్రీమియర్స్ వేస్తుంటారు. కానీ 'ఆంధ్రా కింగ్ తాలూకా' మూవీకి అమెరికాలో ప్రీమియర్స్ నవంబర్ 26నే వేసేస్తున్నారు. సో... ఈ సినిమా నవంబర్ 27నే జనం ముందుకు వస్తోందని టాలీవుడ్ ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఈ విషయాన్ని నిర్మాతలు ఇంతవరకూ అధికారికంగా మాత్రం ప్రకటించలేదు. 'ఆంధ్ర కింగ్ తాలూకా' చిత్రాన్ని మహేశ్ బాబు దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. భాగ్యశ్రీ బోర్సే ఇందులో హీరోయిన్ గా నటించింది. ఆంధ్ర కింగ్ గా ఉపేంద్ర నటించారు. ఈ సినిమా నుండి ఇప్పటికే రెండు సింగిల్స్ రాగా మూడోది అక్టోబర్ 31న రిలీజ్ కాబోతోంది. ఇదిలా ఉంటే... రవితేజ తాజా చిత్రం 'మాస్ జాతర' అక్టోబర్ 31న విడుదల కావాల్సింది. కానీ 'బాహుబలి – ది ఎపిక్' కోసం ఈ సినిమాను ఒక రోజు వెనక్కి తీసుకెళ్ళారు. నవంబర్ 1 నుండి అన్ని థియేటర్లలో నాలుగు ఆటల చొప్పున ప్రదర్శించబోతున్నారు. అక్టోబర్ 31న మాత్రం సాయంత్రం ప్రీమియర్ షోస్ వేస్తారని చెబుతున్నారు.

PUBLISHED BY G.KALPANA AND PRINTED AT YAGNA PRINTERS AND PUBLICATIONS, H.NO 18-105/4, OPP HANUMANPET, MALKAJGIRI(M)MEDCHAL- 500047, MEDCHAL MALKAJGIRI DISTRICT,TELANGANA PUBLISHED FROM H.NO02-66/254,MALLAREDDY NAGAR PHASE 1, GAJULARAMARAM, QUTHBULLAPUR, MEDCHAL-500055, DISTRICT MALKAJGIRI ,TELANGANA, EDITOR : G.DAYAKAR REDDY , RNI :TELTEL/2022/83927, PHONE NUMBER 9908293393,040- 45046154